జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి | బుధవారం 22 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం

## పోలీసుల గౌరవం పెంచుతాం.. సంక్షేమం భాద్యత తీసుకుంటాం

## రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం - మిగతా3లో



## అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

- ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారు
- అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారు
- దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించాం.. అందువల్లే ఇది సాధ్యమైంది

# నిందితులకు కఠినంగా శిక్షపడాలి



## లక్ష్మీ నాయుడి కుటుంబానికి పరిహారం

## నగదుతో పాటు పొలం ఇవ్వాలని నిర్ణయం

## బాధితుడి పిల్లల చదువుకూ దన్ను

## శాంతి భద్రతల సమీక్షలో ప్రకటించిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీ నాయుడు హత్యను సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. సీఎం చంద్రబాబుతో మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఘటన అమానుషం, అమానవీయం అన్న ముఖ్యమంత్రి - మిగతా3లో



# రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

## ఏడాదిలో కిడ్నీ రోగుల ఉచిత డయాలసిస్‌కు పెట్టిన ఖర్చు రూ. 164 కోట్లు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి


**అమరావతి**

కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారంనాడు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో - మిగతా3లో



## వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

- వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తాం
- భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయి
- ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడి



## ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

- "నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు
- ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు
- తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు



## రేపు, మర్నాడు భారీ వర్షాలు

**అమరావతి**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకతమైన అల్పపీడనం అదే ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ%-%వాయువ్య దిశగా కదులుతూ రేపు మధ్యాహ్నానికి ఉత్తర తమిళనాడు మరియు దక్షిణకోస్తాంధ్ర తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా రూపాంతరం చెందుతుందన్నారు. ఆ తదుపరి 24 గంటల్లో మరింత బలపడేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.

# భీమవరంలో పేకాట

- నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరిన డీజీపీని నివేదిక కోరిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- డిఎస్పీ శ్రీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో మాట్లాడిన పవన్ కళ్యాణ్




**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ %-% 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప - మిగతా3లో

# యాక్టివ్ అయిన కేడర్

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు. అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం. ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు



క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా
# మొబైల్ టెస్టింగ్ కిట్స్

**కాకినాడ :** పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్దానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల



నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూఢీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్ధం క్లియర్‌కట్‌గా అర్ధం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కళ్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన



పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు. మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

## శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సమాజంలో అశాంతి సష్టించి...లబ్ధి పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరిలోని 6 ఏపీఎస్పీ బెటాలియన్ లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అమరులు వారు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## నిందితులకు కఠినంగా శిక్షపడాలి.

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు. లక్ష్మీనాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలి. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు. చనిపోయిన లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం. భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం. ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని సీఎం ఆదేశం. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్న సీఎం చంద్రబాబు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని చెప్పిన సీఎం. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందన్న సీఎం. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించిన సీఎం. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగింత కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని ఆదేశాలు ఇచ్చిన సీఎం చంద్రబాబు.

**బాణసంచా పేలుడు మృతులకు రూ. 15 లక్షలు..**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై నివేదిక అందిన వెంటనే మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ. 15 లక్షలు ప్రకటించారు. షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటిరీయల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని నివేదికలో వెల్లడి. హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని పేర్కొన్న అధికారులు. ఏమాత్రం నిబంధనలు పాటించలేదని నివేదికలో వెల్లడి. పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పరిహారం అందించాలని సీఎం ఆదేశం. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆదేశం.

## భీమవరంలో పేకాట..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర డీజీపీకి స్పష్టం చేశారు.
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డి.ఎస్.పి. జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. భీమవరం డి.ఎస్.పి. పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయనీ, సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకొంటున్నారనీ, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు ఉప ముఖ్యమంత్రివర్యుల దష్టికి వచ్చాయి. మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఉప ముఖమంత్రి పవన్ కల్యాణ్ గారు ఫోన్ లో మాట్లాడారు. తన దష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డి.ఎస్.పి. వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని స్పష్టం చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డి.ఎస్.పి. స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలని, పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదష్టితో చూసి శాంతిభద్రతలను పరిరక్షించాలని దిశానిర్దేశం చేశారు. భీమవరం డి.ఎస్.పి.పై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రికీ, రాష్ట్ర డీజీపీకి తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి



ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్డీపీ) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది. ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పీపీపీ విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పీపీపీ విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారని వెల్లడించారు.

# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్



**న్యూఢిల్లీ :** భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఆయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన ప్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం




**న్యూఢిల్లీ :** దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?



బిహార్ శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతోంది. మొదటి దశ పోలింగ్‌కు సరిగ్గా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రధాన కూటములు ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ గెలుపు వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఒకవేళ ఎన్డీఏ గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం ఎవరు అధిష్టిస్తారనే అనుమానం తాజాగా మొదలయింది. బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా సేవలు అందించిన 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు మరో చాన్స్ ఉంటుందా, లేదా అనే చర్చ నడుస్తోంది. నితీశ్ మద్దతుదారులు మాత్రం ఆయనే మళ్లీ సీఎం అంటూ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. తాజా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిస్తే, ఎవరు సీఎం అవుతారనే దానిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో నితీశ్ భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక టీవీ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. "నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు. తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు" అని అన్నారు.

**నితీశ్‌కు బీజేపీ ధోకా**

అమిత్ షా వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నితీశ్ కుమార్‌కు బీజేపీ ధోకా ఇవ్వడం ఖాయమన్నట్టుగా ప్రచారం మొదలు పెట్టాయి. నితీశ్ మరోసారి సీఎం కాలేరని అమిత్ షా స్పష్టంగా చెప్పారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ఎక్స్‌లో బీజేపీ వీడియో షేర్ చేసింది. అమిత్ షా మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, స్వప్రయోజనాల కోసం బిహార్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని కమలనాథులు కౌంటర్ ఇచ్చారు.

**షాకు చిరాగ్ మద్దతు!**

అమిత్ షాకు మద్దతుగా బీజేపీ కీలక మిత్రుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిని ఎన్నుకునే సాధారణ ప్రక్రియ గురించి అమిత్ షా ప్రస్తావిం చారు. ఐదు పార్టీలతో కూడిన మా కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ ప్రక్రియను గౌరవించాలి" అని అన్నారు. కాగా, సీట్ల పంపిణీ వ్యవహారంలో చిరాగ్ గట్టిగా పట్టుబట్టి లోక్ జన్ శక్తి పార్టీకి 29 సీట్లు సాధించుకున్న సంగతి తెలిసిందే.

**ముందే ప్రకటించాలి**

హిందుస్తానీ అవామ్ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మాత్రం భిన్నంగా మాట్లాడారు. కూటమిలో క్లారిటీ, యునిటీ కోసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమారే అంటూ రాష్ట్రీయ లోక్‌మంచ్ ?? జాతీయ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా ప్రకటించారు. నితీశ్ నాయకత్వంలో ఎన్నికల్లో గెలుస్తామని, మళ్లీ అధికారంలోకి వస్తామని మీడియాతో అన్నారు.

**పీకే జోస్యం ఫలిస్తుందా?**

నితీశ్ కుమార్‌కు ఈసారి అధికార యోగం లేదని జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చెబుతూ వస్తున్నారు. జేడీయూకి పరాభవం తప్పదని, 25 సీట్లు కూడా రావని ఆయన అంటున్నారు. శారీరకంగా అలసిపోయి, మానసికంగా బలహీనపడిన నితీశ్ కుమార్ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించలేరని పేర్కొన్నారు. జేడీయూ సంప్రదాయ ఓట్లకు జన్ సురాజ్ పార్టీ గండి కొడుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేస్తున్నారు.

**నల్లేరు మీద నడక కాదు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ ఫేస్‌గా నితీశ్ కుమార్ ప్రస్తుతం ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల గురించి అమిత్ షా సూచనప్రాయంగా వెల్లడించడంతో చర్చ మొదలైంది. ఒకవేళ ఎన్డీఏ కూటమి మెజారిటీ స్థానాలు సాధించి, జేడీయూకు తక్కువ సీట్లు వస్తే నితీశ్‌కు సీఎం పదవి కట్టబెడతారా, లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 14న వెలువడే ఎన్నికల ఫలితాలపై నితీశ్ భవితవ్యం ఆధారపడి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఈ పండుగ సీజన్‌లో రికార్డు అమ్మకాలు..
# చరిత్ర సృష్టించిన భారత రిటైల్ మార్కెట్



**న్యూఢిల్లీ :** ఈ ఏడాది దసరా, దీపావళి పండగ సీజన్‌లో భారత రిటైల్ మార్కెట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరి గిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవల రంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం.పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీ అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారం తగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు.పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది."ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయక త్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచింది" అని సీఏఐటీ ఒక ప్రకటనలో పేర్కొంది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

## వెటర్నరీ డాక్టర్‌పై వచ్చిన ఆరోపణలపై జెడి విచారణ



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలానికి చెందిన తిరువెంగళపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్ పవన్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మంగళవారం జిల్లా అధికారి జెడి ఎన్ ఎ శ్రీనివాసులు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. సుమారు వందమంది పైగా రైతులు స్థానిక డాక్టర్‌పై మేము ఎలాంటి ఫిర్యాదు చేయలేదని స్పష్టంగా తెలిపారు. డాక్టర్ పవన్ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ఎటువంటి సమయమైనా వెంటనే స్పందించి ట్రీట్మెంట్ అందిస్తారని రైతులు పేర్కొన్నారు. ఒకవేళ ఎమర్జెన్సీ అయితే నైటు రాత్రి 8 గంటల తర్వాత అయినా మా పశువులకు చికిత్స అందించేందుకు ఇంటికే వచ్చి సేవలు అందిస్తున్నరు. అని రైతులు జెడి శ్రీనివాసులు కి తెలియజేశారు. ఫిర్యాదుదారుడి ఆరోపణలకు గ్రామస్థుల అభిప్రాయాలకు సంబంధం లేదని జెడి శ్రీనివాసులు విచారణలో తేలినట్టు తెలుస్తోంది. స్థానిక రైతుల తో మాట్లాడిన తర్వాత , డాక్టర్‌పై వ్యక్తిగత వైరం ఉన్న కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని అభిప్రాయ పడినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంగా జెడి శ్రీనివాసులు మాట్లాడుతూ, "రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తగిన నిర్ణయం తీసుకుంటాం, అని తెలిపారు.

## ప్రజా జ్యోతి ప్రతినిధి పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు



**బాపట్ల అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియం సైజ్‌లో మాట్లాడిన ప్రతినిధి, దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ప్రజలకు గుర్తు చేశారు.ప్రతినిధి మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల ధైర్యం, నిబద్ధత మనందరికీ ఆదర్శం. వారి సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కడప జిల్లా ఎస్.పి. ని కలిసిన కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు కడప జిల్లా ఎస్.పి.ఆఫీస్ లో ఎస్పీ గారిని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్. పి.గారు జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి గారిని జిల్లాలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష తదితరులు పాల్గొన్నారు.

## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన ప్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది.ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. "విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది" అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర 'ఆపరేషన్ కగార్'తో మొదలైందని వారు ఆరోపిం చారు. మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మరో లేఖ విడుదలైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 'ఆపరేషన్ కగార్' పేరుతో యుద్ధం చేస్తున్నాయని, మావోయిస్టులను హత్య చేస్తున్నా యని ఆ లేఖలో విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 23 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని, 24వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయా లని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి.. అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు

బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారం భించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రోడ్ల సమస్యలపై గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ తుషార్ గిరినాథ్ సహా తదితర అధికారులతో చర్చించినట్లు

# దేశ రక్షణలో అమరులైన పోలీస్ వీరులను స్మరించుకున్న బాపట్ల జిల్లా

**బాపట్ల అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరికి ఆవశ్యకమని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ తెలిపారు.మంగళవారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద అమర్ జవాన్ స్థూపం వద్ద నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అమరుల వివరాలతో కూడిన రోల్ ఆఫ్ ఆనర్ పుస్తక్ ట్రోలిను జిల్లా కలెక్టర్ అందుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. ఉమామహేశ్వరరావు, ఏఆర్ డిఎస్పి విజయ సారధి, ఎస్పీ ద్వారా అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ రోజు దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన దేశమంతా వీర పోలీస్ సిబ్బందిని గౌరవంగా స్మరిస్తున్నామని తెలిపారు. 1959లో లడాక్‌లో జరిగిన ఘటనా ప్రకారం 10 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు చైనా దళాలను ఎదుర్కొని వీరమరణం పొందారని ఆయన గుర్తుచేశారు.పోలీస్ శాఖ ప్రజాస్వామ్యానికి మూలస్థంభం, ప్రతి సందర్భంలో, ఉత్సవాలు, ఎలక్షన్స్, విపత్తులలో ప్రజల భద్రతను కాపాడటంలో పోలీస్ సిబ్బంది ముందుంటారని ఆయన తెలిపారు. అలాగే, బాలికల, మహిళల భద్రత కోసం శక్తి యాప్, శక్తి టీమ్‌లు, మాదకద్రవ్య రహిత రాష్ట్రం కోసం ఈగిల్ నిఘా, అదృశ్య బాలికలను గుర్తించేందుకు ఆపరేషన్ ట్రేస్, విద్యార్థులను రక్షించేందుకు ఆపరేషన్ సేఫ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి బి. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, 1959లో లడాక్‌లో భారత



జవాన్లు అధిక సంఖ్యలో చైనా సైనికులను ఎదిరించి దేశానికి ప్రాణాలు బాసారని, ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు. 1.9.202431.8.2025 మధ్య అమరులైన 191 పోలీస్ సిబ్బందిని గుర్తించి నివాళులు అర్పించారని చెప్పారు. కార్యక్రమం సమయంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్న ర్యాలీ నిర్వహించగా, అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు అందజేశారు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు , డిఎస్పీలు, ఆర్డీవో గ్లోరియా, జిల్లా డీఎంహెచ్వో విజయలక్ష్మి,తహసిల్దార్ సలీమా, పోలీసులు, విద్యార్థులు, అమరవీరుల కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దివ్యాంగులతో గడపడం నా అదృష్టంగా భావిస్తా:





రాష్ట్ర మంత్రి నిమ్మల
దివ్యాంగులతో దీపావళి పండుగ సంతోషాన్నిచ్చింది
దివ్యాంగులు.. దేవుని స్వరూపులు
దీపావళి పండుగ నాడు కుటుంబ సమేతంగా కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ నవ దంపతులు, దివ్యాంగులతో గడిపిన మంత్రి నిమ్మల

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) న్యూస్ పోడూరు, అక్టోబర్ – 22 :** పాప పుణ్యాలు కానీ రాని.. అభం శుభం తెలియని ఎవరైనా నా బంధువులు ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అని భావించే భగవంతుని స్వరూపులు మానసిక దివ్యాంగులు అని, వారితో కుటుంబ సమేతంగా దీపావళి పండుగను జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి పాలకొల్లులో అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాలలో మానసిక విద్యార్థులతో కలిసి కుటుంబ సమేతంగా మంత్రి రామానాయుడు దీపావళి పండుగను జరుపుకున్నారు. విద్యార్థులందరికీ కొత్త దుస్తులను మంత్రి రామానాయుడు, ఆయన సతీమణి సూర్య కుమారి దంపతులు, ఇటీవల కొత్తగా వివాహమైన కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ లతో కలిసి అందజేశారు. స్వయంగా స్వీట్లు తినిపించారు. కొద్దిసేపు మానసిక పిల్లలతో సరదాగా గడిపారు. వారితో కలిసి బాణా సంచాను కాల్చారు. అక్కడే ఉన్న గోశాలలో ఆవులకు దాణ తినిపించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కుటుంబ సమేతంగా దివ్యాంగుల మధ్య దీపావళి రోజున కుటుంబ సభ్యులు లేరు అనే లోటు లేకుండా కుటుంబ సమేతంగా వచ్చి వారి మధ్య పండుగ జరుపుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి రోజున దివ్యాంగులతో గాని, ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో గాని విద్యార్థులతో జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని తృప్తిని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, దీప్తి అప్పారావు బొక్క రమాకాంత్, మండెల రాంప్రసాద్, మేడిశెట్టి కేశవ, కిలారు రామారావు, వందనపు ప్రసాద్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అర్బన్ సీఐ లింగప్ప రూరల్ సీఐ కృష్ణయ్య పోలీస్ సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అర్బన్ సిఐ లింగప్ప రూరల్ సీఐ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనదని బాధ్యతాయుతమైనదని శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24 గంటలు శ్రమిస్తున్నారని తెలిపారు. పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా భావించండి మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము మాపై విశ్వాసం పెంచుకోండి ప్రజాసేవే మా పరమావధిగా ప్రజలు శాంతి జీవనం గడపడం మా సంకల్పం అని తెలిపారు. అమరవీరులను ఆదర్శంగా తీసుకొని పోలీసులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ జయరామిరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్స్ ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్ ల్యాబ్స్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**డాక్టర్ వి. మల్లేష్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి**



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక ఎన్జీవో హోమ్ నందు బద్వేలు లో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని వార్త ప్రచురించినందుకుగాను కడప జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ ను సమావేశపరిచి అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను మరియు డయాగ్నోసిస్ సెంటర్స్ ను ల్యాబ్ ను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ బి మల్లేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య పేర్కొన్నారు. అటు రిజిస్ట్రేషన్ చేయని యెడల అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పిటల్ మరియు ల్యాబ్ లు నిర్వహించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ప్రతి ప్రైవేటు హాస్పిటల్ మరియు ల్యాబ్ నందు ఫీజు వివరములు పట్టికను తప్పకుండా డిస్ప్లే చేయవలెనని అదేవిధంగా ఆస్పత్రుల పరిసరాల పరిశుభ్రతను బయోమెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఫైర్ ఎన్ ఓ సి ను అందరూ తప్పకుండా పాటించి హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా అదేవిధంగా హాస్పిటలకు వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు అన్ని ప్రైవేటు గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరగకుండా చూసుకుని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అందరూ ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు డాక్టర్ శరత్చంద్ర పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ వి శివరాంరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు శివ గంగరాజు మొదలగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సందర్భంగా పలువురు జర్నలిస్టులకు

**జర్నలిస్ట్ యూనియన్ తరపున టపాసులు బహుమతులు**




**గోపవరం అక్టోబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ వెంకటేష్)** దీపావళి సందర్భంగా సోమవారం నాడు బద్వేల్ జర్నలిస్టు యూనియన్ నాయకులు భూమిరెడ్డి వెంకటేష్.శేఖర్ రాయల్.వి.వి. రమణ గారి చేతుల మీదుగా పలువురు జర్నలిస్టులకు యూనియన్ తరపున టపాసులు ప్యాకెట్ బహుమతి గా యూనియన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సంతోషం ని వ్యక్తపరిచారు. మరియు జర్నలిస్టులు మాట్లాడుతూ దీపావళి పండగ సందర్భంగా టపాసులు ప్యాకెట్ బద్వేల్ ప్రాంతంలోని ప్రతి ఒక్క జర్నలిస్టుకు అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని యూనియన్ నాయకులను అభినందించారు. అలాగే ప్రజా జ్యోతి జర్నలిస్టు చాన్ భాషా మాట్లాడుతూ ఒకే కుటుంబంలా జర్నలిస్టులందరూ పండుగ జరుపుకోవాలని ఒక మంచి ఆలోచనతో ఇలా టపాసుల ప్యాకెట్ పంచడం మహా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమం జరిగేటప్పుడు. ప్రతి ఒక జర్నలిస్టుల కు అందేలాగా ఏర్పాటు చేస్తే ఇంకాస్త బాగుంటుందని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు.

## నేడు ఉదయగిరి నియోజవర్గంలో మంత్రి ఆనం పర్యటన...



**ఉదయగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** నేడు 22వ తేదీ బుధవారం ఉదయగిరి నియోజకవర్గంలో దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటిస్తారని కార్యాలయం సోమవారం తెలిపింది. ఉదయం 11.30 గంటలకు వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ప్రజలతో సమావేశం అవుతారు. ఆ తర్వాత దుత్తలూరు మండలంలోని నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానాన్ని సందర్శిస్తారు.

## అన్నవరం గ్రామంలో మురళీరాజు పర్యటన



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్వి ప్రసాద్** శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో, ప్రత్తిపాడు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు మరియు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ వరుపుల సుబ్బారావు గారి పుట్టినరోజు వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదునూరి మురళీకృష్ణం రాజు గారు పాల్గొని కేక్ కటింగ్ ద్వారా సుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు, అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ గారు, అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తులు కుమార్ రాజా గారు, సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు గారు, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు సహా పలువురు సాదరంగా హాజరయ్యారు.

## బత్తుల రవికుమార్‌కు వైఎస్ఆర్సిపి కాకినాడ జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్ష పదవి



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా: పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పేద ప్రజలకు న్యాయసహాయం అందించడం, పార్టీ పట్ల అంకితభావం చూపించడం వల్ల బత్తుల రవికుమార్‌ను కాకినాడ జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడిగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి గారు నియమించారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన పత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా గోదావరి ఘాట్ శుభ్రం



**తాళ్లపూడి, అక్టోబర్ 21,ప్రజాజ్యోతి న్యూస్** కార్తీక మాసం ప్రారంభం కావడంతో వేకువ జామున గోదావరి స్నానాలు ఆచరించే భక్తులకు, మరియు అయ్యప్ప స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, లైట్లు ఏర్పరిచి మెట్ల దారిని శుభ్ర పరచినట్లు వేగేశ్వరపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కైగాల. శ్రీనివాస్ తెలిపారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య**



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో కార్పొరేట్ మతతత్వ మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం సమానత్వం సౌభ్రతత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి ప్రజల ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దామని డిసెంబర్ 6,7 తేదీలలో కడప నగరంలో 9వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అభివృద్ధి సంపద సృష్టి సంక్షేమం తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రస్తుతం సంపదను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే కార్యక్రమంలో ఉన్నారని ప్రజా సంపద అయిన లాభాలలో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. గంగవరం పోర్టును మత్సకారులపై కాల్పులు జరిపి మరి ఆదాని కంపెనీకి అప్పచెబుతున్నారని, బాక్స్ సెట్ గనులను జిందాల్ కంపెనీకి కడప గనులను మిట్టల్ కంపెనీకి అప్పచెబుతున్నారని, అధికారం కోసం సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ గా మిగిలిపోయిందని మనువాద శక్తులను దన్నుగా ప్రోత్సహిస్తూ అందిస్తూ అధికార వర్గమే కార్యక్రమాలు చేపడుతుందని భావాజాలంతో యువత ప్రభావితం అవుతున్నారని అత్యాచారాలు షెడ్యూల్ కులాలపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పోటీ పడకుండా మోడీ భజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోటీ పడుతున్నారని, నరేంద్ర మోడీ ఈ 16 నెలల్లోనే నాలుగు పర్యాయాలు రాష్ట్రంలో పర్యటించారని వందలాది కోట్లు ఖర్చు పెట్టి దుర్వినియోగానికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని వారు తెలిపారు. వెనుకబడిన ఆంధ్రప్రదేశ్కు విభజన హామీల ప్రకారం ప్రత్యేక హెూదా ఇవ్వాలని రాయలసీమ ఉత్తరాంధ్ర నుండి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కనీస వేతనం 600 అమలు చేయాలని వైద్య రంగంలో ప్రైవేటీకరణ రద్దు చేయాలని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించి 4 విధానాన్ని రద్దు చేసి విద్యరంగా ప్రైవేటీకరణ నిలిపివేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణను నిలిపివేసి పరిశ్రమలలో 80% ఉద్యోగాలను స్థానికులకు ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ప్రతినెల 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించి స్కీం వర్కర్ లందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్ని రంగాలలో కాంట్రాక్టు విధానాలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ లను వర్తింపచేయాలని ఆదివాస ప్రాంతాలలో 1/70 యాక్టును కచ్చితంగా అమలు చేసి ఏజెన్సీ ప్రాంతాలలో పక్కనే ఉన్న ఆదివాస గ్రామాలను ఫైవ్ షెడ్యూల్ లో చేర్చాలని వీసా చట్టం అమలు చేయాలని, మైనింగ్ లీజులను రద్దు చేయాలని రైతు భూములలో ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆపాలని , వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో కార్మిక చట్టం అమలు చేయాలని రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని కడప ఉక్కు ఫ్యాక్టరీ భాకరాపేట గిద్దలూరు రైల్వే మార్గం బద్వేల్ పెద్ద చెరువును కలసపాడు రా చెరువును మినీ రిజర్వాయర్ గా చేయాలని సోమశిల వెనుక జలాలను పై ఇచ్చిన జీవో ను అమలు చేసి తక్షణమే పనులు ప్రారంభించే విధంగా రాష్ట్ర మహాసభలలో ఒక అజెండాపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, ఏరియా కమిటీ సభ్యులు బాబు, రామరాజ్, మహబూబ్బాషా,జయరామ్ రాజు, చంద్రపాల్ ,నారాయణ, విజయరావ్, పండు, శివరాం పార్టీ నాయకులు రమణ ఓబులేష్ చెన్నయ్య , సాంసోన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**కూటమి ప్రభుత్వం హామీ అమలు చేయాలి**
**ఈనెల 28న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కరపత్రాలు విడుదల**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 21 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కూటమి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని ఈనెల 28న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవణ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా విజయవంతం చేద్దామని ,భవణ నిర్మాణ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎస్ సలీం భాషా తెలిపారు. మంగళవారం టమోటా మార్కెట్ యార్డు వద్ద వద్ద ధర్నా కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు భవణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ,పడాల రమణ ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, సంక్షేమ బోర్డులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సొంత నిధులు కోటి రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా దారి మల్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40వేల పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేయాలని కోరారు.భవణ నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద కార్మికులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, మురళి, వెంకటరమణ,చిన్నప్ప, బాబు,రఫీ,శంకర, ఆంజినేయులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణ




**రాయచోటి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం"ను నిర్వహించారు. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "మన దేశ పోలీస్ సిబ్బంది ఎటువంటి కష్టసమయంలోనైనా ప్రజల భద్రత కోసం ముందుండి పనిచేస్తారు. ఉగ్రవాదులు, నేరస్తులు, విపత్తులు వంటి ఎన్నో ప్రమాదకర పరిస్థితుల్లో తమ ప్రాణాలను అర్పించి దేశ ప్రజలను రక్షిస్తున్నారు. అటువంటి అమరవీరుల త్యాగాలను మనమందరం గుర్తుంచుకోవాలి" అని అన్నారు."అక్టోబర్ 21 తేదీ ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటాం. 1959 లో లడాఖ్ ప్రాంతంలోని హాట్స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో 10 మంది భారతీయ పోలీస్ సిబ్బంది వీరమరణం పొందారు. వారి త్యాగానికి గౌరవార్థం ఈ దినోత్సవం ఆరంభమైంది" అని వివరించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు విద్యార్థిని విద్యార్థులు విరాళాల సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ దేశ భద్రత మరియు దేశ ప్రజల కోసం విశ్రాంతి లేకుండా నిర్విరామంగా పోలీస్ శాఖ వారు సేవ చేస్తున్నారని వివరించారు. పోలీస్ విభాగం చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, "సమాజం అభ్యున్నతికి పోలీస్ సేవలు అపూర్వమైనవి. ప్రతి పౌరుడు పోలీసుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలి" అని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ అమరవీరుల ఆత్మ శాంతి కోసం ఒక్క నిమిషం మౌనంగా నిలబడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రెడ్డయ్య, అధ్యాపకులు కే మురళీకృష్ణ, సునీత మరియు విద్యార్థిని మరియు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

**మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీస్ అందజేసిన మున్సిపల్ కార్మికులు**



**బద్వేల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారికి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు మరణించిన, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకు లోకి విరమించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, 7, 12 ,2023 నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్వీపర్స్ వంటి వారికి వేతనాలు పెంచి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున నవంబర్ 3 నుండి సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలని, అదేవిధంగా కరోనా నుండి ఇప్పటివరకు పనిచేస్తున్న కార్మికులను ఆప్కోసులోకి చేర్చాలని పట్టణ ప్రజలకు అనుకూలంగా సిబ్బందిని పెంచాలని, వరు అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరాజు ప్రసాద్ చిన్న వెంకటేశు శ్రీనివాసులు వెంకటేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.ం

## స్వాతి నక్షత్రం సందర్భంగా యోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** బుధవారం కార్తీక మాసం మొదటి రోజు, నరసింహ స్వామి జన్మదినం స్వాతి నక్షత్ర సందర్భంగా ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో బుధవారం ఉదయము నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ నిర్వహించబడుతుందని వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ జరుగుతుందని అలాగే శ్రీరామదండు భజన సంగం(పుల్లయ్య) వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతుందని, బక్తాదులు స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.

## ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 21** ముఖ్యమంత్రి చెప్పిన విధంగానే మాట తప్ప కుండా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే పింఛన్ పెంపు రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్న భూ సమస్య కు తక్షణ పరిష్కారం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కిందని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ,పేదల ఆకలి తీర్చేం దుకు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,విద్యను ప్రోత్సహిం చడంలో భాగంగా విద్యార్థులను తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ, దేశానికి వెన్నెముక అయినటువంటి అన్నదాతకు అన్నదాత సుఖీభవ పెంపు, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉద్యోగస్తులు అందరికీ కూడా మంచి వసతులు కల్పించడంలో భాగంగా డి ఎ ప్రకటించి వారి ముఖాల్లో దీపావళి కాంతులు విరజిల్లే విధంగా ముందుకు సాగిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రధాని మోడీ పర్యటన విజయ వంతం కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వ హయాంలోనే ఊహించని విధంగా సూపర్ సిక్స్ పథకాలని సూపర్ హిట్ చేసి చూపించాడు మన ముఖ్యమంత్రి మంచి మనస్సు తో రాష్ట్ర అభివృద్ధి సాధించడం జరుగు తుందని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రజలందరికీ నాగేశ్వరరావు యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం




**శిరివెళ్ల అక్టోబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ దస్తగిరి బాబు, ఎస్ఐ చిన్న పీరయ్య తమ సిబ్బందితో కలిసి ఎర్రగుంట్ల జెడ్పీ హై స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోక్సో చట్టం, సైబర్ సేఫ్టీ, మాదక ద్రవ్యాల ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే నియమ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల సీఐ , ఎస్ఐ , పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన







రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్ గారు,జిల్లాప్రధాన న్యాయమూర్తి శ్రీ కబర్ధి గారు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు,జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ గారు,

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 21** దేశ,రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో (01.09.2024 నుండి 31.08.2025) ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 191మంది పోలీసులకు ఘన నివాళి విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు,సేవలు మరువలేనివని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్ గారు,జిల్లాప్రధాన న్యాయమూర్తి శ్రీ కబర్ధి గారు,జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు,జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ గారులు అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి ,జిల్లాప్రధాన న్యాయమూర్తి,జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్మృతి పరేడ్ కు హజరై,పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి గారు టీజీ భరత్ గారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ,ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. 01.09.2024 నుండి 31.08.2025 నాటికి భారత దేశ వ్యాప్తంగా 191మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభధ్రతల పరిరక్షణలోఈ సంవత్సరం 5 మంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు చేసే ప్రాణా త్యాగాలు మన గుండెల్లో నిలిచిపోతాయన్నారు. పోలీసులు శాంతిభధ్రతలు కాపాడుతూ,నిజాయితీగా పని చేస్తూ,నేరాలు జరగకుండా, ప్రజలకు రక్షణగా నిలుస్తున్నారు. దేశంలో, మన రాష్ట్ర ప్రభుత్వ పోలీసింగ్ ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు. పోలీసులు నూతన టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నారు అమరవీరుల త్యాగాలను ఎప్పటికి మరచిపోలేమన్నారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కబర్ధి గారు మాట్లాడుతూ దేశం లో ఆగస్టు,15 జనవరి 26 ఆ రెండు రోజులు అందరూ ఏ విధంగా గుర్తుంచుకుంటారో అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా గుర్తుంచుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం అంతకంటే ఏ త్యాగం లేదన్నారు. ఏ సంఘటన జరిగినా గుర్తుకొచ్చేది మొదటగా పోలీసులే,రోడ్డు ప్రమాదాలు,ఫైర్,ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేన్నారు. మానవ జీవనంలో పోలీసు వ్యవస్థ ఒక భాగంగా మారిందన్నారు. పోలీసుల అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబరు 21వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది జవానుల పై శత్రువులు దాడి చేయగా,ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు.దేశ భద్రతకు సరిహద్దుల్లో ఆర్మీ జవాన్లు ఎక్కువగా ప్రాణ త్యాగాలు చేస్తున్నారన్నారు .దేశ, రాష్ట్ర అంతర్గత శాంతి భద్రత కమ్యూనలిజం, నక్సలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ రాత్రి, పగలు విధి నిర్వహణలో ఏపీ , సెంట్రల్,గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సంను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు. పోలీసుల అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు.అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. దేశ రక్షణ,శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల ప్రాణ త్యాగాల సేవలు ఎంతో అమోఘమైయున్నారు. జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ఐఏయస్ గారు మాట్లాడుతూ అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమన్నారు.లా అండ్ ఆర్డర్, సమస్యలు, వివిఐపిలు, ఉత్సవాలు,పండుగలు,వివిధ రకాల బందోబస్తులు నిర్వహిస్తుంటారన్నారు. ప్రజల, ధన, మాన, ప్రాణాలను కాపాడడంలోఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళ్తున్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళు లు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా గారు చదివి వినిపించారు.వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరులు (యు.డి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం,కె. రాముడు) కుటుంబాల వారిని శాలువ,పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,కూడా,చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హోంగార్డు కమాండెంట్,సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్,అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్ ఉపేంద్రబాబు,పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి గారు,సిఐలు,ఆర్ ఐలు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు,ఎస్సైలు,ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది,పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

# చవలమూడి మేఘన ను కిమ్స్ లో పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్.





**నెల్లూరు అక్టోబర్21 (ప్రజా జ్యోతి న్యూస్)** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలై కిమ్స్ లో చికిత్స పొందుతున్న, చవలమూడి మేఘన ను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ నెల్లూరులోని కిమ్స్ లో మంగళవారం పరామర్శించారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం, దూబుగుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, చవలమూడి బాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై, కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దూబు గుంట కు వెళు తుండగా, మార్గమధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, గత బుధవారం సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో ప్రమాదంలో చవలమూడీ బాబు,(34)మమత,(27)మరియు వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. మేఘనకు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘనకు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కిమ్స్ లో మేఘనను పరామర్శించి ఎమ్మెల్యే వారి బంధువులతో మాట్లాడుతూ పాపకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మృతుల కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తానన్నారు. అదేవిధంగా బోర్ వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేయించి, ఇన్సూరెన్స్ వచ్చేలాగా చూస్తాను అని తెలిపారు. పాపను జాగ్రత్తగా చూసుకోవాలని బంధువులకు తెలిపారు.

# కార్పొరేట్ సెలూన్ షాపులో తొలగించాలని రిలే నిరాహార దీక్షలు





**గుంతకల్లు అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం లో కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించాలని సాంప్రదాయ మంగలి వృత్తి దారుల ఉపాధిని రక్షించాలని గత 45 రోజులు నుండి వివిధ రూపాలలో క్షవర వృత్తిదారు ల సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాలలో అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రజా ప్రతినిధులు కాని,అధికారులు కాని,ఏ మాత్రం స్పందించిన పరిస్థితి లేదు.మరి దిక్కుతోచని పరిస్థితిలో మంగళవారం నుండి మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలుచేపట్టారు.ఈ దీక్షలకు సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ నల్లప్ప, వైఎస్ఆర్సిపి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం గుత్తి నాయకులు రంగ స్వామి,శ్రీనివాసులు,మరియు రజక సంఘం నాయకులు దేవేంద్రప్ప దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ క్షవర వృత్తిదారులది న్యాయమైన కోరిక గుంతకల్లు పట్టణంలో ఎటువంటి పరిశ్రమలు లేవు పూర్వం నుండి ఈ వృత్తిని చేస్తున్నది మంగలి వారే అటువంటి వృత్తిలోకి కార్పొరేట్ వాళ్లు రావడం అంటే సాంప్రదాయ వృత్తిని దూరం చేయడమే అవుతుం ది వృత్తిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మీద కూడా ఉంది ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని స్థానికంగా సాంప్రదాయ క్షవర వృత్తి మీదే ఆధారపడి జీవిస్తున్న స్థానికు లైన మంగలి వృత్తి దారులకు అండగా ఉండాలని, ఇప్పుడు న్న కార్పొట్ మండల షాపుల ను అన్నిటిని తొలగించాలని కోరారు.ఈ దీక్షకు మద్దతుగా గుంతకల్లు పట్టణ రెడీమేడ్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు బాషా సంఘీభా వం తెలపడం జరిగింది. దీక్షలో కూర్చున్న వారు క్షవర వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి సూరి,పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధికారి.బ్రహ్మ,నాయకులు వాసుశంకర్,మధునీలా,శివ, అంజి ,బాల,నవీన్,కుమార్ స్వామి,సురేంద్ర,రంగా, మురళి దీక్షలు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు నా ఘన నివాళులు**

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.పోలీసు అనే పదానికి సేవ, త్యాగం, గంభీరం, తెగువ పర్యాయ పదాలన్నారు.1959 అక్టోబర్ 21 న జరిగిన దురదృష్ట సంఘటనను గుర్తుచేసుకుంటూ వారి త్యాగాలును స్మరణం చేసుకోవడం కోసం ప్రతి ఏటా అక్టోబర్ 21 న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఏ అన్యాయం జరిగినా, ఏ ఆపద కలిగినా ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది పోలీసు అని, పోలీసు లేని సమాజాన్ని ఊహించ లేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తోందన్నారు. విపత్కర పరిస్థితుల్లో వారు కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసు వ్యవస్థపై ఎంతో గౌరవం ఉందన్నారు. అమరులైన పోలీసులకు శ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు.

## తూర్పు కాపు జాతి అభివృద్ధికి కృషి చేస్తా

**– విద్య , ఉపాధి సాధికారత ,సామాజిక అభివృద్ధిని పెంపొందిస్తా**

**– ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ గా లోలుగు వెంకట్**

**?– శుభాకాంక్షలు తెలిపిన పలువురు**



**శ్రీకాకుళం ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ గా లోలుగు వెంకట్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంకేమ సంఘం జాతీయ మహా సభలు విజయవాడలో ఘనంగా జరిగాయి. ఈ మహాసభలో తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా పిసిని చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ గా వెంకట్ ను ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి కేటాయించేందుకు తూర్పుకాపు జాతి పెద్దలందరికి ?హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తూర్పుకాపు యువత జాతి అభివృద్ధికి,విద్య, ఉపాధి సాధికారత , సామాజిక ప్రగతికి కృషి చేయడానికి ఈ అవకాశం నాకు వచ్చినందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు.?ఈ విశిష్ట బాధ్యతను తనపై నమ్మకంతో అప్పగించిన జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ కు, జాతీయ , రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులందరికీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు సంఘ పెద్దలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ ప్రెసిడెంట్ గా లోలుగు వెంకట్ ఎన్నికైన సందర్భంగా ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, అభినందనలు తెలి పారు.తూర్పు కాపుసంక్షేమం కోసం, సమగ్ర అభివృద్ధి కోసం నా వంతు కృషి చేయడానికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా వెంకట్ హామీ ఇచ్చారు.

## మాలేపాటి సుబ్బానాయుడు గారి మరణం పార్టీకి తీరని లోటు

ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**మాలేపాటి సుబ్బానాయుడు గారి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల ..**

**మాలేపాటి సుబ్బానాయుడు గారి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**



**దగదర్తి, అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** దగదర్తి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు గారి పార్థివదేహానికి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలందించిన మాలేపాటి సుబ్బానాయుడు గారు పార్టీ శ్రేణులలో అంచెలంచలుగా ఎదిగి, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విశేష సేవలు అందించారని క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో పనిచేసిన ఆయన, కపటంలేని నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీ పటిష్టతకు, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. సుబ్బానాయుడు గారి మరణం పార్టీకి తీరని లోటు అని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కాకర్ల సురేష్ గారు ప్రార్థించారు.

## ఆక్రమనకు గురైన పంచాయతీ సీసీ రోడ్డు....



**కొండాపురం అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** కొండాపురం మండలంలోని తూర్పు ఎర్రబల్లి పంచాయతీ లో బసిరెడ్డి పల్లి గ్రామంలో నీ వాగు పోరంబోకులో ఇటీవల సిమెంట్ రోడ్డు నిర్మించారు. అదే గ్రామానికి చెందిన ఓ వెక్తి వాగు పోరంబో స్థలాన్ని ఆక్రమించుకుని సీసీ రోడ్డు నిర్మించికుని ఆ బాట కు పూర్తి హక్కులు నాకు కలవని గ్రామస్తులు ఎవరూ ఆ దారి వైపూ వెళ్ళకుండా ట్రాక్టర్ లు అడ్డుపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 532 లో రామాలయం నిర్మాణం చేపతూతుండగా అదే రోడ్డు వైపు గ్రామస్తులు వెళుతున్న అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని గ్రామంలో కొందరు వ్యక్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం అధికారులు దృష్టికి వెళ్లిన ఫలితం శూన్యం.. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపి గ్రామస్తులకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎక్కడ చూసినా కల్తీ...కల్తీ... కల్తీ... కల్తీ తిండి..ఆరోగ్యానికి గండి

**జి.కొండూరు:( అక్టోబర్ 21 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా పరిధిలో...కల్తీ పాలు కల్తీ,తినే తిండి కల్తీ, నెయ్యి కల్తీ,పళ్ళ లో కల్తీ కూరగాయలలో కల్తీ,కల్తీ అప్పడాలు,కల్తీ మద్యం...అసలు కల్తీ కి కాదేది అనర్హం అన్న చందాన సర్వం!కల్తీ చేసేస్తూ ప్రజాల ప్రణాలను హరిన్చేస్తున్నారు కల్తీ బాబులు. అసలు ఇందులో ఏది అసలో... ఏది నకిలీ అన్నదే పెద్ద ప్రశ్న? అసలు ప్రకృతి ని ఎలాగో కల్తీ చేసేసాడు మానవుడు.అయితే సృష్టిలో కల్తీ లేనిది ఒక్క తల్లి పాలలోనే అంటే అతిశయోక్తి కాదు.ఇది నిజం!అని నమ్మక తప్పదు.తల్లి ప్రేమలో....నాన్న ప్రేమలో కల్తీ ఉండదు.ప్రజలు సురక్షిత మైన ఆహారపు అలవాట్ల పట్ల కల్తీ ఆహారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.మార్కెట్ లో మనకు లభ్య మయ్యే చాలా రకాల వస్తువులలో కల్తీ కలుస్తోందన్న విషయం తెలుస్తోంది.అందులో ను అది పండ్లు కవాచ్చు...పప్పు కావచ్చు.గోధుమలు, మసాలాలు, పాలు, కూరాగాయలలో, రంగు రంగుల అప్పడాలలో, చిన్న పిల్లలు తినే రంగు రంగుల ప్యాకెట్లలో...రక రకాల రసాయనాలు వాడుతూ వాటిని రూపొందిస్తున్నారు.కల్తీ చేసిన ఆహార పదార్ధాలు తినడం వల్ల చాలా ప్రామాదం అని దానివల్ల తీవ్ర నష్టం కలుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.రంగు రంగుల ప్యాకెట్లలో ఆకట్టుకునే తినుబండారాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విషతుల్యమైన రసాయనాల తో తయారు చేసిన ఆయా ఆహార పదార్థాలు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర దుష్ప్రభావం చూపుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎలాంటి అనుమతి లేకుండా రకరకాల పేర్లతో కొందరు వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో విరివిగా హెూల్సేల్ షాపుల్లో తినుబండారాల ప్యాకెట్లను జోరుగా విక్రయిస్తున్నారు. అలాగే పట్టణాలతో పాటు....పల్లెల్లోనూ ఈ ప్యాకెట్ల విక్రయం జోరుగా సాగుతోంది.నిత్యం వేల రూపాయల్లో వ్యాపారం కొనసాగుతోంది. నాసిరకమైన ఉత్పత్తులను నగరాల నుంచి దిగుమతి చేసుకొని జోరుగా వ్యాపారం చేస్తున్నారు.జిల్లా కేంద్రం నుంచి మారుమూల గ్రామాల వరకు సైతం కల్తీ ఆహార పదార్ధాల రంగు...రంగుల ప్యాకెట్లు విస్తరించి ఉన్నాయి.ప్రభుత్వ పాఠశాలల ఎదుట ఏర్పాటు చేసిన చిల్లర









దుకాణాల్లో కేవలం ఒకటి రెండు రూపాయలకే ఆయా ప్యాకెట్లు లభిస్తున్నాయి. మార్కెట్లో బ్రాండ్ కంపెనీలను తలపించేలా రంగురంగుల బొమ్మలతో ప్యాకింగ్ చేస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తినుబండారాలకు రంగులు, చాట్ మాసాలా వేసి రంగులు రుచిని జోడిస్తున్నారు. ఈ కల్తీ ఆహార పదార్థాలు తింటున్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు.మార్కెట్లో లభించే తినుబండారాలు చిన్నారులకు ఎంతో హాని కలిగిస్తున్నాయి. రంగు రంగుల ప్యాకింగ్లతో చిన్నారులను ఆకర్షించేలా ప్యాకెట్లు రూపొందించి వ్యాపారులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నాసిరకం వస్తువులతో కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తుండడంతో ఆరోగ్యాలపై పెను ప్రభావం చూపుతోంది.కల్తీ ఆహార పదార్థాలు తినడం వల్ల చిన్నారులకు రకరాకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జోరుగా జరుగుతున్నా సంబంధిత ఆహార కల్తీ నియంత్రణ, ఆరోగ్యశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోడంతో చిన్నారుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. మారుమూల గ్రామాలకు సంబంధిత అధికారులు రాకపోవడంతో వ్యాపారం జోరుగా సాగుతోంది.గ్రామాల్లో ఏ షాపులో చూసినా రంగురంగుల ప్యాకెట్లు,ప్లాస్టిక్ తో చేసిన అప్పడాలు దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఒకటి ఆరా తనిఖీలతో సరిపెడుతున్నారు. ఇక, పల్లెల వైపు అయితే కన్నెత్తి చూడడం లేదు. దీంతో గ్రామాలల్లోకి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి.కల్తీ తినుబండారాలు తినడంతో ఆకలి సరిగా కాకపోవడం, కడుపులో నట్టలు తయారు కావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. పిల్లలకు జీర్ణ వ్యవస్థకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి ఆహార పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలి. రంగు...రంగుల ప్లాస్టిక్ అప్పడాలు, రంగు..రంగుల ప్యాకెట్లతో ఆకర్షించే కల్తీ పదార్థాలను కొననివ్వకుండా, పెద్దలు అయినా పిల్లలకు అయినా పోషక ఆహారాలను అందించే విధంగా కల్తీ లేని పదార్థాలను తీసుకుంటే... మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంటుంది.

# కోవూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**వరద హెచ్చరిక..**
**– ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోండి**
**– జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారితో ఫోను లో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ...!**



**కోవూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమశిల నుంచి వరద వచ్చే ప్రమాదం పొంచి ఉన్న తరుణంలో పెన్నా తీరం వెంట ఉన్న కోవూరు నియోజకవర్గ ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారితో ఫోన్లో ఆమె మాట్లాడారు. ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె చర్చించారు. పెన్నా పొర్లుకట్టలు పలుచోట్ల బలహీనంగా ఉన్నాయని, కట్టల వెంట ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వరద ముప్పు నుంచి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు కూడా వరద, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న తరుణంలో లోతట్టు, తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వోలు, విఆర్వోలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. తీర ప్రాంతాల్లో గంటకు 4565 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## చినుకు పడితే చిత్తడే..ప్రమాదపు అంచుల్లో విద్యుత్ తీగలు...

**అధికారులూ పట్టించుకోండయ్యా..**



**వరికుంటపాడు అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి కె. సంతోష్)** ఇటీవల కురిసిన వానలకు మండల, గ్రామ రహ దారులైతే మరీ అధ్వానంగా తయా రయ్యాయి. వరికుంటపాడు మండలం నల్లబోతుల వారి పల్లి గ్రామం రహదారి చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. పలుచోట్ల ద్విచక్రవాహనంపైనే కాదు, కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు చేరి బురదతో ఎక్కడ గుంతలున్నాయో, ఎక్కడ రోడ్డు ఉందో తెలీని పరిస్థితి. దీంతో పలువురు వాహనదారులు గుంతలో పడి గాయాలైన సంఘటనలూ లేకపోలేదు,వాహనాల్లో ప్రయాణం సరికదా,కనీసం నడవడానికి కూడా ఈ రోడ్డు ఇబ్బందిగా ఉంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోంది. అదేవిధంగా రహదారికి ప్రక్కన విద్యుత్ తీగులు క్రిందకి వేలాడడంతో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందని గ్రామస్తుల ఆందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు విద్యుత్ శాఖకు చెప్పిన వారు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు విద్యుత్ తీగల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి...

**అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకి రాకండి.....!**
**ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి..!**



**ఉదయగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం లోని 8 మండలాలలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు తెలిపారు. అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఎవ్వరు బయటకి రావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. విస్తారం గా కురుస్తున్న వర్షాలు తొ పాడి రైతులు, అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలందరు దృఢమైన భవనాలలో ఉండాలని పెచ్చులూడి న స్లాబ్ లు ఇతర గుడిసెలు లోతట్టు ప్రాంతం ప్రజలు సురక్షిత ప్రాన్తాలలో ఉండాలని ఈ సందర్భంగా రాజ గోపాల్ రెడ్డి గారు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులొ ఉండాలని ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు ఈ సందర్భంగా కోరారు.

## నరక చతుర్దశి సందర్భంగా గ్రామోత్సవం....!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 21( ఆంధ్ర పత్రిక )** జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో నరక చతుర్దశి పర్వదినం సందర్భంగా గ్రామోత్సవం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి గారు, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణా ధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి గారు, పాలక మండలి సభ్యులు గ్రామోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి భక్తిశ్రద్ధలతో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. భక్తులు గ్రామోత్సవంలో శ్రీ స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు శ్రీ నక్కల శివకృష్ణ గారు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.దేవస్థానం నందు భక్తులు ప్రతి రోజు గో మాతను పూజించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. భక్తులలో గో సేవా భావనను పెంపొందించడం, ఆధ్యాత్మికతతో కూడిన పూజా కార్యక్రమాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ప్రారంభించింది.దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోశాలలో ప్రతి రోజు ఉదయం పూజలు నిర్వహించబడతాయి. భక్తులు గోమాతకు పూజ, నైవేద్యం, గో గ్రాసం సమర్పించవచ్చు ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం..!



**వింజమూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు పంచాయతీలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన గంగ పట్ల కొండయ్య , గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కొండయ్య మృతి పట్ల సంతాపం తెలియజేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సోమవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున 10,000 రూపాయలు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి స్థానిక నాయకులు ఏగినేని శ్రీనివాసులు, పల్లాపు అరుణ అందజేశారు. పేద కుటుంబాలను ఆదుకోవడంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ముందు ఉంటారని ఇలాంటి సేవకుడు మనకు దొరకడం అదృష్టం అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## చెరువుల తలపిస్తున్న రోడ్లు..



**కొండాపురం అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** కొండాపురం మండలంలోని తూర్పు ఎర్రబలి పంచాయతీలో బసిరెడ్డి పల్లె గ్రామంలోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారుతున్న నాయకులు మారుతున్న రోడ్లు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి మాదిరిగానే ఉన్నాయి. వర్షాలు పడితే మోకాళ్ళలోకి నీళ్లలో ప్రజలు తిరగలేని పరిస్థితి. అసలే భారీ వర్షాలు భయబ్రాంతులకు గురవుతున్నరూ. రోడ్లలో కాలనీలలో మురుగునీరు నిలువ ఉండి విష జ్వరాల భారిన పడే అవకాశం ఉందని కొందరు తెలుపుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి రోడ్లు వేయాలని స్థానికులను కోరుతున్నారు.

## దీపావళి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ....

**జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విలేకరులకు స్వీట్ బాక్స్ పంపిణీ..**



**ఉదయగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారి ఆదేశాల మేరకు, ఉదయగిరి నియోజకవర్గం కొట్టే వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా, పనిచేస్తూ ప్రజా గొంతుకగా మారి ప్రజా సేవలో పనిచేసే జర్నలిస్టులు, విలేకరులను గౌరవిస్తూ దీపావళి సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆల్లూరు రవీంద్ర చేతుల మీదుగా ఉదయగిరి మరియు సీతారామపురం మండలాల్లోని సుమారు 35 మంది విలేకరులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ తరఫున స్వీట్ బాక్స్ లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంధం వెంకటయ్య, ఏనుగుల శ్రీకాంత్, పెట్లు కిరణ్ కుమార్, కల్లూరి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఏకరసానంద స్వామి ఆరాధనోత్సవాలు



**అక్టోబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక గీతాశ్రమం వీధిలో వున్న ఎరుకలయ్య స్వామి ఆశ్రమం నందు నామ ఎరుకలయ్య (ఏకరసానంద స్వామి) మరియు నామా కమలాక్షమ్మ ఆరాధన ఉత్సవాలు ఆశ్రమ సహాయ కమీషనర్, కార్యనిర్వహణా ధికారి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజున నామా ఎరుకలయ్య ఆరాధన ఉత్సవముల సందర్భముగా నామా ఎరుకలయ్యకి ఉదయం అభిషేకము, మరియు గీతా పారాయణాలు ఆశ్రమము అర్చకులు వెల్లాల నాగలింగేశ్వర శర్మ, శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానము శైవాగమ పాఠశాల అధ్యాపకులు వెంకటేష్ శర్మ మరియు పాఠశాల విద్యార్థులు ద్వారా నిర్వహించారు. పూజ అనంతరము ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆశ్రమం ఆధ్వర్యంలో నడిచే శ్రీ కృష్ణ గీర్వాణ ఓరియంటల్ హైస్కూలు మరియు శ్రీ రామ కృష్ణ ఓరియంటల్ ఎలిమెంట్రీ స్కూలు హెడ్ మాస్టర్, వారి సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


# అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గజ్జి షణ్ముఖరావు

- 20 ఏళ్ల సేవలకు గుర్తింపు
- జర్నలిస్టుగా విశేష ఖ్యాతి

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** అఖిల భారతీయ యాదవ మహాసభ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గజ్జి షణ్ముఖరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల యానాంలో జరిగిన అఖిల భారతీయ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ నియామక పత్రాన్ని అందించారు.యాదవ సామాజికవర్గానికి రెండు దశాబ్దాల పాటు సేవలందించిన షణ్ముఖరావుకు సముచిత స్థానం దక్కింది. షణ్ముఖ రావు సీనియర్ జర్నలిస్ట్ గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం సిక్కోలు టుడే దిన పత్రికకు సంపాదకులు గా పని చేస్తున్నారు.అలాగే జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షునిగా పని చేస్తున్నారు.ఈయన యాదవ సామజిక వర్గానికి ఎనలేని సేవలందించారు.. అందుకే సంఘ నేతలు గుర్తించి కీలక బాధ్యతలు అప్పజెప్పారు.షణ్ముఖరావు కు పదవి రావటం పై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. షణ్ముఖ రావు సంఘానికి గొప్పసేవలు అందించారని ,అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ ప్రశంసించారు. జిల్లా అధ్యక్షులు నర్తు రామారావు, జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొర్రాయి వాసుదేవరావు, యాదవ నేతలు నర్తు ప్రేమ్, వంజరాపు కసవయ్య, కలగ. శ్రీనివాస్, కలగ జగదీశ్,అందాల. శేషగిరి రావు, పాలిన శ్రీనివాస్, డొక్కరి. దానయ్య, ఉంగ సాయికృష్ణ, ముడిమించి నవీన్ యాదవ్, లొడగల కామేష్ యాదవ్, సప్ప. నవీన్, దుక్క గన్ని రాజు, దుక్క రాజు, వంజరాపు ధనుంజయ తో పాటు పెద్ద ఎత్తున యాదవ సామాజిక పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.



# కండలేరు జలాశయాన్ని ముంచెత్తుతున్న వరద....





తుఫాను పరిస్థితులుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన శాసనసభ్యులు కురుగొండ్ల..

**వెంకటగిరి, అక్టోబరు 21(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లాలోని కండలేరు జలాశయానికి వరద నీటి ప్రవాహం పెరుగుతోందని నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ తుఫాన్ ప్రభావంతో ఎగువ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో జలాశయం ను మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం డ్యాం అతిది గృహంలో ఇంజినీర్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. జలాశయం పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. "తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటే, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలి" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు నీటి స్థాయిని మానిటర్ చేస్తూ, అవసరమైతే అధికారులు గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమిక్ష సమావేశంలో రాపూరు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మాలేపాటి సుబ్బానాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు.....

- నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మాలేపాటి సుబ్బా నాయుడు మరియు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలేపాటి బానుచందర్ స్మారకార్థం సోమవారం కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా 2022 నుండి 2024 వరకు సుబ్బానాయుడు ఎంతో నిబద్ధతతో పనిచేశారన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారన్నారు. ఆయన అకాల మరణం కావలి నియోజకవర్గానికి మాత్రమే కాకుండా, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన మరణం పార్టీ కార్యకర్తలందరినీ దుఃఖంలో ముంచేసిందని అన్నారు. తన ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనే సుబ్బానాయుడు సోదరుని కుమారుడు బానుచందర్ కూడా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడం హృదయ విదారకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువ నాయకుడిగా ఎదుగుతున్న బానుచందర్ భవిష్యత్తులో పార్టీకి అద్భుతమైన నాయకత్వం చూపుతాడని అందరూ నమ్మిన సమయంలో ఆయన అకాల మరణం దగదర్తి మండలానికి తీరని లోటని తెలిపారు. సుబ్బానాయుడు సేవలను గుర్తించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని, రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలను వినియోగించుకోవాలని చంద్రబాబు భావించారన్నారు. కానీ అకాల మరణం రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి, ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు పెద్ద నష్టమని అన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, ఆ ఇద్దరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఆ కుటుంబానికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పుష్పాంజలి ఘటించారు.







## చెరువును చదును చేసి చెట్లు నాటుతున్న చెలించని వీఆర్వో.....


**చెరువును ఆక్రమిస్తుంటే మండల స్థాయి రెవిన్యూ ఉన్నతాధికారి ఎందుకు మాట్లాడటం లేదు....?**

**ఓజిలి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** ఓజిలి మండలం తహసిల్దార్ విలేకరుల సమావేశం నిర్వహించి మరి చెప్పారు కదా ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తమకు తెలియజేయమని.... వార్తాపత్రికలో ఏనుగు వాడ సర్వే నంబర్ 4 లో చెరువును కబ్జా చేశారని అందులో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక కథనాలు వెలువడిన స్పందించకపోవడం దేనికి నిదర్శనం.... మండల రెవెన్యూ ఉన్నతాధికారి మాట చెబుతారే గాని ఆ మాట మీద నిలబడరు అంటున్నారు మండల ప్రజలు.తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, ఏనుగువాడ గ్రామంలో పెత్తనదారులు పెట్రేగిపోతున్నారు..... రెవెన్యూ అధికారులు కబ్జా దారుల కొమ్ముకాస్తున్నారు.ఏనుగువాడ గ్రామానికి చెందిన ఒక ప్రబుద్ధుడు చెరువును అమాంతం మింగేసి అందులో చదును చేసి నిమ్మ చెట్లు, జామాయిల్ చెట్లు, వేసుకునీ దర్జాగా పండించుకుంటున్నాడు..ఇదే విషయంపై వార్తా మాధ్యమాలలో అనేక మార్లు కథనాలు వెలువడిన రెవెన్యూ అధికారులు మాత్రం చెల్లించడం లేదు.... పెత్తనదారుల నుంచి పెద్ద ఎత్తున అవినీతి ముడుపులు, రెవిన్యూ అధికారులు తీసుకుంటున్నారు.... అంటూ మండల ప్రజలు విమర్శిస్తున్నారు..ఓజిలి రెవిన్యూ కార్యాలయంలో ఏ మూలనైనా కొంచెం నీతి, నిజాయితీ ఉంటే..... మండల స్థాయి రెవెన్యూ ఉన్నతాధికారి ఇచ్చిన మాటపై నిలబడితే.... ఆక్రమించిన చెరువును కబ్జాదారుల చేతుల్లో నుంచి విడిపించి మా గ్రామానికి మేలు చేస్తారు..... అంటూ గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు..చూద్దాం ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో నీతి, నిజాయితీలు మిగిలి ఉన్నాయో లేదో.....?




## అగస్త్యేశ్వరునికి భస్మార్చన ఘనంగా ధనలక్ష్మీ పూజ

**అక్టోబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో దీపావళి పండుగ సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వరి ఉత్సవ కమిటీ వారి ఆద్వర్యంలో ధనలక్ష్మీ పూజ వైభవంగా నిర్వహించారు. అమావస్య రోజున శ్రీ స్వామి వారికి భస్మార్చన, అభిషేఖములు నిర్వహించారు. ఉత్సవములో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సహాయ కమీషనర్, కార్య నిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఇస్కాన్ ఆధ్వర్యంలో నేడు గోవర్ధనగిరి పూజ



**అక్టోబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రంలో బుధవారం గోవర్ధనగిరి పూజ, శ్రీకృష్ణుని గోవర్ధన లీలా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి నిరంజన్ గోవిందదాస్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవర్ధన గిరి పూజలో భాగంగా నేడు వేకువజామున మంళహారతి మంత్ర జపం, గురు పూజ, గోవర్ధన లీలా శ్రవణం, హరినామ సంకీర్తన, శ్రీకృష్ణబలరాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, హారతి, గోవర్ధన గిరి ప్రదక్షణ, మధ్యాహ్నం 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలుపై ఎత్తిన విధంగా ప్రత్యేక సెట్టింగ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధి వసుమన వెంకటేష్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కు వందనం

**అక్టోబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** 21-10-2025వ తేదీన మైదుకూరు వ్యవసాయ సంచాలకులు ఎం కృష్ణమూర్తి అలాగే స్థానిక వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి కలిసి కడప జిల్లా, మైదుకూరు మండలం గల ఎరువుల దుకాణములను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా శ్రీ సాయి లక్ష్మి ఫర్టిలైజర్స్, సద్గురు సాయి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ శ్రీనివాస ట్రేడర్స్, లక్ష్మీ వెంకటేశ్వర షాపుల నందు గల ఎరువులకి సంబంధించిన రికార్డులను స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్,సేల్ బిల్స్ ను మరియు స్టాక్ నిలువలను పరిశీలించడమైనది. యూరియా స్టాక్ నిల్వలను పరిశీలించడం జరిగింది ఈ తనిఖీల్లో భాగంగా ఏ డి ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎరువుల డీలర్లకు కింది సూచనలు చేయడం జరిగింది 1. యూరియా ఎల్లప్పుడూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు( ఎమ్మార్పీ ) మాత్రమే విక్రయించవలనని తెలియజేయడం జరిగింది. 2 యూరియా అమ్మకాలను ఇతర ఎరువులు లేదా ఇన్‌పుట్‌లతో లింక్ చేయరాదు. 3. ప్రతి రైతుకు ఎరువులు అమ్మిన వెంటనే రసీదు ఇవ్వడం తప్పనిసరి. 4. స్టాక్‌లు, కొనుగోలు అమ్మకాల రిజిస్టర్లు, రైతులకు ఇచ్చిన రసీదులు ఎల్లప్పుడూ నవీకరించబడి తనిఖీకి అందుబాటులో ఉంచబడవలెను ఈ- పాస్ యంత్రంలో ఉన్న స్టాక్ స్థితి భౌతిక స్టాక్ (గ్రౌండ్ బాలెన్స్) కు కచ్చితంగా సరిపోవలెను 5. యూరియా మరియు ఇతర ఎరువుల అమ్మకాలలో బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయం, లేదా ఏవైనా అక్రమాలు జరిగితే ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ( ఎఫ్ సి ఓ -1985) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు అలాగే జిల్లాలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని తెలియజేశారు.

## ప్రొద్దుటూరులో అడ్డు అదుపు లేని అసాంఘిక కార్యక్రమాలు

- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**అత్తవారి 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకీ ప్రొద్దుటూరు పట్టణంలో అడ్డగా మారాయి అంటూ రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువయ్యాయి. కడప నుంచి గోవాకు క్యాసినో కి యువకులను లక్షల్లో డబ్బులు కట్టించుకొని జూదం క్రికెట్ బెట్టింగ్ అసాంఘిక కార్యక్రమాలు ప్రొద్దుటూరు నుంచి టిడిపి నాయకులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కౌన్సిలర్లు అక్రమ బియ్యం నకిలీ మద్యం యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఈనెల 23న కడప నుంచి క్యాసినో ఆటకు ఇండిగో విమానంలో టికెట్లు బుక్ చేసిన టిడిపి నాయకులు. ఈ విధంగా అక్రమ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని రాచమల్లు తెలిపారు.

## బాపట్లలో అన్నా క్యాంటీన్ తనిఖీ చేసిన కలెక్టర్



**బాపట్ల అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల సూర్యలంక రోడ్‌లోని అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో 5 రూపాయల టోకెన్ తీసుకొని భోజనం చేసి, భవన నిర్మాణ కార్మికులతో కలసి భోజనం చేశారు. ఆహార నాణ్యత, మెనూ అమలు, పారిశుద్ధ్య పరిస్థితులు, భోజన సౌకర్యాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్నవారు క్యాంటీన్‌లో భోజనం వసతులు బాగున్నాయని కలెక్టర్కు తెలిపారు. ఎక్కువ మంది భోజనార్థులు వచ్చే సమయంలో సౌకర్యాల కోసం వెనుక భాగంలో ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేయాలని, సరిపడా ఆహార నిల్వలు ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం.



**గుత్తి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** గుత్తి పట్టణం లోని సీఐ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద ఉన్న అమరవీరుడు వడ్డే ఆంజనేయులు విగ్రహానికి ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ నాగమణిక్యం, పోలీస్ సిబ్బందితో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీఐ రామారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24 గంటలు శ్రమిస్తున్నారని తెలిపారు. పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా భావించండి మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము.మాపై విశ్వాసం పెంచుకోండి ప్రజాసేవే మా పరమావధిగా ప్రజలు శాంతి జీవనం గడపడం మా సంకల్పం అని తెలిపారు. అమరవీరులను ఆదర్శంగా తీసుకొని పోలీసులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుత్తి సీఐ రామారావు, ఎస్ఐ సురేష్,ఏఎస్ఐ నాగమణిక్యం ఏఎస్ఐ రామాంజనేయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది ఉద్యోగులను దగా చేస్తున్న ప్రభుత్వం

- చంద్రబాబుది ఉద్యోగ వ్యతిరేక పాలన...!
: ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్
నెల్లూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..!
- డీఏ బకాయిలను వడ్డీ లేకండా రిటైర్మంట్ సమయంలో తీసుకోవాలా?
- మిగతా 3 డీఏల పరిస్థితి ఏంటి?
- పీఆర్సీ కమిషన్ ఎప్పుడు వేస్తారు?
- పీఆర్సీ కమిషన్ వేసేలోపు తక్షణం 30 శాతం ఐఆర్ ప్రకటించాలి..!
- ఉద్యోగుల బకాయిలు రూ.34 వేల కోట్లు విడతల వారీగా ఇప్పటి నుంచే చెల్లించాలి..!
: ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** ఒకపక్క ఉద్యోగుల పొట్టగొడుతూ వారి సంపదను స్వాహా చేస్తున్న కూటమి ప్రభుత్వం వారిని ఉద్ధరించినట్టుగా ప్రచారం చేసుకుంటోం దని, మొన్న దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన ఒక పెండింగ్ డీఏ కూడా మోసమేనని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దీపావళికి ముందు చంద్రబాబు ఉద్యోగులతో మాట్లాడి ప్రెస్‌మీట్ పెడితే ఏదో ఉద్ధరిస్తాడనుకుంటే నాలుగు పెండింగ్ డీఏల్లో ఒకే ఒక్కటి రిలీజ్ చేస్తామని చెప్పాడని అన్నారు. ఆ అరియర్స్‌ని కూడా రిటైర్మంట్ సమయంలో ఇస్తామని చెప్పి ఉద్యోగుల కడుపు మీద కొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఆర్సీ కమిషన్, ఐఆర్, రూ. 34 వేల కోట్ల పెండింగ్ బకాయిల గురించి ప్రస్తావించకుండానే చంద్రబాబు ప్రెస్‌మీట్ ముగించడం చూస్తే ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమైందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే... - ఇచ్చిన ఒక్క డీఏ కూడా మోసమే ఉద్యోగులను ఉద్ధరించేసినట్టుగా రెండు రోజులుగా కూటమి ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసుకుంటోంది. ఉద్యోగులకు డీఏ ధమాకా, దీపావళి బొనాంజా అంటూ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటోంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఎన్నికల్లకు ఇచ్చిన హామీలు పక్కడపెడితే వారికి హక్కుగా దక్కాల్సినవే ఇవ్వకుండా ఒక డీఏ రిలీజ్ చేసి వారికి బిక్షం వేస్తున్నట్టు మట్లాడుతున్నారు. రెండు రోజుల క్రితం దీపావళికి ముందు నేరుగా సీఎం చంద్రబాబు ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవడంతో ఈసారి ఉద్యోగుల హామీలన్నీ నెరవేరుస్తారని అనుకున్నారు. నాలుగు డీఏలు ఇవ్వడంతోపాటు పీఆర్సీ కమిషన్ వేస్తారు, పెండింగ్ అరియర్స్ రిలీజ్ చేస్తారని, 30 శాతం ఐఆర్ ఇస్తారని ఉద్యోగులంతా భావించారు. కానీ తీరా చూస్తే సీఎం చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి ఒకే ఒక్క డీఏ ఇచ్చేయడం చూసి ఉద్యోగులంతా నివ్వెరపోయారు. పీఆర్సీ కమిషన్ పైగానీ, ఐఆర్ పైగానీ, పెండింగ్ అరియర్స్ విషయంలో కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా చాలించాడు. ఇచ్చిన డీఏలోనూ ఉద్యోగులకు జరిగిన మోసమే కనిపిస్తోంది. - వైయస్ఆర్‌సీపీ అయిదేళ్ళ పాలనలో 11 డీఏలు వైయస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లలలో ఆర్నెళ్లకు ఒక డీఏ చొప్పున 10 డీఏలు ఇవ్వడంతో పాటు గత చంద్రబాబు ప్రభుత్వం పెండింగ్ పెట్టిన డీఏ ను కూడా రిలీజ్ చేసి మొత్తం 11 డీఏలు ఇచ్చారు. మాజీ సీఎం వైయస్ జగన్ నాలుగు డీఏలు పెండింగ్ పెడితే అందులో ఒక డీఏ ఇస్తున్నట్టు చంద్రబాబు డీఏల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్పాడు. 2024 లో జనవరి, జూన్ తోపాటు 2025 జనవరి జూన్ నెలల డీఏలు ఇవ్వాల్సి ఉందని చంద్రబాబే చెబుతున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వాల్సిన డీఏలను కూడా జగన్ ఖాతాలో వేసి తప్పించుకోవాలని చూడటం హేయం. వైయస్సార్సీపీ హయాంలో ఒక డీఏ పెండింగ్ లో ఉండటానికి కూడా కారణం కేంద్ర ప్రభుత్వ జాప్యమే. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం డీఏ రిలీజ్ చేసిన తర్వాత రాష్ట్రాలు ప్రకటించడం అనేది ఆనవాయితీ. ఆ ప్రకారం కేంద్రం జనవరి 2024లో రిలీజ్ చేయాల్సిన డీఏను మార్చి 6న ప్రకటించడంతో ఆ వెంటనే మార్చి 11న ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రకటించలేకపోయాం. 2024 జనవరి డీఏను ఇప్పుడు ప్రకటించారు. దానికి సంబంధించి డీఏ అరియర్స్ ని కూడా రిటైర్ అయ్యేటప్పుడు ఇస్తామనడం దారుణం. చంద్రబాబు తప్ప దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చెప్పడం చూడలేదు. పైగా ఈ అమౌంట్‌ను పీఎఫ్ అకౌంట్ లో కూడా జమ చేస్తామని చెప్పకపోవడం దుర్మార్గం. ఇప్పుడు ఎంత బకాయి ఉందో ఆ మొత్తమే వడ్డీ కూడా లేకుండా 30 ఏళ్ల తర్వాత ఇస్తామని చెప్పడం ఉద్యోగులను దారుణంగా వంచించడమే. చంద్రబాబు తీసుకొస్తున్న ఇలాంటి కొత్త సంస్కృతితో ఉద్యోగుల జీవితాలు ఏమైపోతాయో ఆలోచించాలి. రిటైర్ అయిన ఉద్యోగుల డీఏల గురించి ఏమీ ప్రస్తావించడం లేదు. - పీఆర్సీ కమిషన్ ఊసే లేదు పీఆర్సీ కమిషన్ కాల పరిమితి ముగిసి ఇప్పటికే రెండేళ్ళ మూడు నెలలు గడిచిపోయింది. అయినా కొత్త పీఆర్సీ వేయలేదు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో పీఆర్సీ కోసం వేసిన కమిషన్‌ను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడగానే, కమిషనర్ చైర్మన్‌తో రాజీనామా చేయించారు. తరువాత ఈరోజుకీ పీఆర్సీ కమిషన్ వేయడానికి కూడా చంద్రబాబుకి మనసు రావడం లేదు. ఈరోజు పీఆర్సీ కమిషన్ వేసినా దాని నివేదిక వచ్చి అమలు చేయడానికి కనీసం ఏడాది సమయం పడుతుంది. ఉద్యోగుల సంఘాల మీటింగ్‌లో పీఆర్సీ కమిషన్ వేస్తామని చెప్పకుండా తప్పించుకోవడం దుర్మార్గం కాదా? పీఆర్సీ వేయనప్పుడు ఐఆర్ ఇవ్వడం ఆనవాయితీ. కానీ రెండేళ్ళ మూడు నెలల కాలంలో ఐఆర్ కూడా ఇవ్వని దారుణ పరిస్థితిని చంద్రబాబు నేతృత్వంలో ఉద్యోగులు ఎదుర్కొంటు న్నారు. కోవిడ్ వంటి పరిస్థితులున్నా సాకులు చెప్పి తప్పించుకోకుండా ఆరోజున వైయస్ జగన్ 23 శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలిచారు. 27 శాతం ఇస్తామని చెప్పి 23 శాతమే ఇచ్చారని, ఇది రివర్స్ పీఆర్సీ అని ఆరోజున, ఎన్నికల సమయంలో కూడా చంద్రబాబు సహా కూటమి నాయకులు ప్రచారం చేసుకున్నారు. నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని హేళన చేసి మాట్లాడిన చంద్రబాబు



అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పీఆర్సీ ఎందుకు ఇవ్వలేదు. కనీసం కమిటీ కూడా వేయకపోగా వైయస్ జగన్ హయాంలో వేసిన కమిటీతో కుట్రపూరితంగా రాజీనామా చేయించారు. - రూ.34 వేల కోట్లకు ఉద్యోగుల బకాయిలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైయస్ జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.22 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలున్నాయని చంద్రబాబు గెలిచిన వెంటనే అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశాడు. ఆ రూ.22 వేల కోట్లు దఫదఫాలుగా చెల్లిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఉద్యోగుల ఓట్లతో గెలిచిన చంద్రబాబు, తీరా గెలిచాక వాటి ఊసే ఎత్తడం లేదు. చంద్రబాబు ఇచ్చిన శ్వేతపత్రంలో రూ.22 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పాడు. మొన్నటి ప్రెస్‌మీట్‌లో రూ.34 వేల కోట్ల అరియర్స్ ఉన్నాయని చెబుతున్నాడు. బకాయిలు చెల్లిస్తానని చెప్పి, ఏకంగా రూ. 12 వేల కోట్లు పెంచేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ఇది మోసం కాదా? రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఏవైనా ఉంటే వెంటనే చెల్లిస్తారు. కానీ చంద్రబాబు మాత్రం 2027-28 లో 12 వాయిదాల్లో ఇస్తానని చెప్పడం వారిని వేధించడమే. పింఛన్ పై ఆధారపడి జీవించే వృద్ధులను కూడా వేధించడం న్యాయమా అని చంద్రబాబు ఆలోచించుకోవాలి. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా కర్నాటక, తమిళనాడుతో పోల్చి చూపించి ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలి, ఉద్యోగుల జీతాలు తగ్గించుకోవాలని చంద్రబాబు హేళనగా మాట్లాడుతున్నాడు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు చేస్తున్న దుబారాను తగ్గిస్తే, ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గుతుంది. వాలంటీర్లకు జీతాలు పెంచుతానని చెప్పి, వారిని రోడ్డు పాలు చేశారు. సచివాలయ ఉద్యోగుల విషయంలోనూ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మీకు అనవసరంగా జీతాలిస్తున్నామని సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి అనడం సరికాదు. పోలీసులకు 4 సరెండర్ లీవ్‌లకు గానూ ఒక్కదానికే అనుమతి ఇస్తూ, రెండు నెలల తరువాత రూ.105 కోట్లు విడుదల చేస్తాను అని చెప్పడం దారుణం. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకునేందుకు సీఎంగా వైయస్ జగన్ దానిని ప్రభుత్వపరం చేస్తే, దానిపైనా సీఎం చంద్రబాబు వక్రబాష్యం చెబుతున్నాడు. ఆర్టీసిని కాపాడాలనే ఉద్దేశమే ఆయనకు లేదు.

# ఈనెల 28,29,30న జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి.

**పోడూరు, అక్టోబర్21,,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఈనెల 28, 29, 30 తేదీల్లో పెనుగొండలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పి.వి ప్రతాప్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాల కాలంలో చేసిన ఉద్యమాలు, పాలకులు గతంలో సాగించిన ప్రస్తుతం అవలంబించే అనేక అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను మహాసభలలో రూపొందించడం జరుగుతుందన్నారు. సిఐటియు ప్రధానంగా కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నికరంగా నిజాయితీగా వారి పక్షాన పోరాడుతుందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలని, కార్మిక రాజ్యం స్థాపన కోసం సిఐటియు కృషి చేస్తుందని తెలిపారు. ప్రధానంగా గతం, ఈ కాలంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఉద్యోగుల కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం జరిగిందని విమర్శించారు. ప్రధానంగా కార్మికులకు సంబంధించి వేతనాలు, పనిగంటలు, సౌకర్యాలు వంటి విషయంలో కార్మికుల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కార్మికులకు సంబంధించి పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు వంటివి చట్ట ప్రకారం ఏమీ కూడా అమలు కానటువంటి పరిస్థితి ఉంది. పాలకులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. యజమానులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు . కార్మికుల యొక్క శ్రమ లేకపోతే సంపద సృష్టి అనేది జరగదని, అటువంటి సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గానికి కనీసం న్యాయం చేయలే నటువంటి పరిస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయి. పని గంటల్లో మార్పు 13 గంటల పని , వేతనాలు పెంపుదల లేమితో మహిళలకు అర్ధరాత్రి షిప్టులు కూడా వేస్తున్నారు. ఈ




విషయాలపై సిఐటియు రానున్న కాలంలో సమరశీల పోరాటాలకు ఈ మహాసభల్లో చర్చిస్తుందన్నారు. సమస్యలపై పెద్ద ఎత్తున కార్యచరణ కు సిద్ధమవుతుందన్నారు. పెనుగొండ ప్రాంతంలో పెద్దలు, దాతలు, శ్రేయోభిలాషులు అందరూ కూడా ఈ మహాసభలు విజయవంతానికి కృషి చేయవలసిందిగా కోరురారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, శీలం ఏసు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సురేష్ విజ్ఞప్తి..

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి...!

అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకి రాకండి...!



**వింజమూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం లోని 8 మండలాలలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయగిరి శాసనసభ్యులు విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఎవ్వరు బయటకి రావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. విస్తారం గా కురుస్తున్న వర్షాలు తొ పాడి రైతులు, అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజలందరు దృఢమైన భవనాలలో ఉండాలని పెచ్చులూడి న స్లాబ్ లు ఇతర గుడిసెలు లోతట్టు ఉండవద్దు అన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రెవిన్యూ,విద్యుత్, పోలీస్,అగ్నిమాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్కడు... పోలీస్

ఎస్సై బాల నరసింహులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణక దినోత్సవం దేశం కోసం వీరమరణం పొందిన తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన వేపదిన్నె ధనుంజయ గారిని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మరించుకుంటూ తుగ్గలి మండల బాల నరసింహులు గారు తన సిబ్బంది తోటి మారెళ్ళ గ్రామంలో ఉన్న ధనుంజయ గారి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించడం అయినది. ధనుంజయ గారు దేశం కోసం తన ప్రాణాలను అర్పించి వీరమరణం పొందారని, అలాంటి వీరుల త్యాగ ఫలితంగానే మనమందరం స్వేచ్ఛ స్వాతంత్రాలతో జీవిస్తున్నామని, కాబట్టి వారు మనమనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, దానిని దృష్టిలో ఉంచుకొని మనమందరం దేశభక్తితో, బాధ్యతగా జీవనం సాగించాలని అన్నారు.

## పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరుడైన వీర జవాన్ ధనంజయ కు నివాళులుఅర్పించిన

పత్తికొండ రూలర్ సీఐ పులి శేఖర్




**ప్రజా జ్యోతి పత్తికొండ** తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామానికి చెందిన వీర జవాన్ ధనంజయుడు కార్గిల్ యుద్ధంలో అమరుడయ్యారు. దీంతో పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరుడైన వీర జవాన్ ధనంజయ కు 2018 సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన అప్పటి తుగ్గలి ఎస్సై, ప్రస్తుత పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ నివాళులు అర్పించారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణక దినోత్సవం


## కోటకొండ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో భాగ్యలక్ష్మి




**రుద్రవరం అక్టోబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలోని కోటకొండ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా ఎంపీడీవో భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ తనిఖీ చేయడం జరిగినది. అలాగే అన్ని సర్వేలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది .అటు తరువాత సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. కొందరు సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరవడంతో అలాగే విధులకు హాజరు గాని సిబ్బందికి మెమోలు జారీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలన్నారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుబ్బారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మురళీ కృష్ణంరాజు





**కాకినాడ జిల్లా అక్టోబర్ 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు నియోజకవర్గంలో ప్రజలకు అందించిన సేవలు అజరామరం అని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు.శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే,వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వరుపుల సుబ్బారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్నవరం వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మురళిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి వరుపులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పేదలు,వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా,ఎంపీటీసీ దడాల సతీష్,వైసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, అన్నవరం వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, బలువు రాంబాబు, బొల్లు నాగేశ్వరరావు, కోన బాబ్జి,గింజాల కొండబాబు, వెంకటేశ్వరరావు,బీళ్ళ ప్రసాద్, కటకం ఈశ్వరరావు, రవి, కటకం ప్రసాద్,పెద్దింటి లక్ష్మణ్,నౌడు శ్రీనివాస్,బండారు అర్జున్ రావు,పోకనాటి వెంకటేశ్వరరావు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# .భారీ వర్షాల నేపథ్యంలో నేడు జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు సెలవు

.పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి
.ప్రజల సహాయార్థ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699
జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**అక్టోబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో భారీవర్షాలపై మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున, యంత్రాంగం ఎటువంటి ఇబ్బందులనైనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తం చేస్తూ ఎవరూ సముద్రంలోనికి వెళ్లకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందించేందుకు బియ్యం, సరుకులు అందించేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వర్ష ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నీట మునిగిన పంట పొలాల ప్రాథమిక నివేదిక సిద్ధం చేయండి : కలెక్టర్ నీట మునిగిన పంట పొలాల వివరాలను సేకరించి ప్రాథమిక నివేదిక సిద్ధం చేయాలని వ్యవసాయాధికారులను కలెక్టర్ హిమాన్ష్ శుక్ల ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో పంట పొలాలు ఎంతమేర నీటమునిగాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని సూచించారు. నేడు పాఠశాలలకు సెలవు : కలెక్టర్ తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ నెల 22న (బుధవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు : కలెక్టర్ భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 24 గంటల పాటు ఈ కంట్రోలు రూం పనిచేస్తుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల భద్రతే లక్ష్యంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి,




**అక్టోబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** వారి కుటుంబాలకు యావత్ భారతదేశం తోడుగా ఉన్నామని తెలియజేసే మహత్తరమైన రోజే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవమని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల అన్నారు. మంగళవారం నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అమరవీరుల కుటుంబసభ్యులు పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున చెక్కులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1959వ సంవత్సరము అక్టోబరు 21వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో మనదేశ సరిహద్దు అయిన లడక్ భూ భాగంలోకి చైనా దురాక్రమణకు పాల్పడిన సమయంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్లకు నివాళిగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. 2024 సెప్టెంబర్ 1 నుండి 2025 అక్టోబర్ 1 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, మన నెల్లూరు జిల్లాలో కూడా 10 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు పణంగా పెట్టిన పోలీసు సిబ్బందికి తమ ప్రగాఢ నివాళి అర్పిస్తున్నామన్నారు. దేశం కోసం పోలీసు అధికారులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారు మన సమాజంలో ధైర్యం, సేవాభావం, నిబద్ధతలకు ప్రతీకలన్నారు. వారి కుటుంబాలకు మద్దతుగా, అండగా నిలవడం మనందరి కర్తవ్యంగా భావించాలని, అదే వారిపట్ల మనం చూపగల అత్యున్నత నివాళిగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ దేశం స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా ఉండడానికి పోలీసుల వీరోచిత పోరాటాలే కారణమన్నారు. దేశ సరిహద్దుల్లో మనందరి భద్రత కోసం పోలీసు జవాన్లు అహర్నిశలు పహారా కాస్తూ, తమ జీవితాలను పోలీసులు పణంగా పెడుతున్నట్లు ఎస్పీ చెప్పారు. దేశ భద్రతతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్న ఎస్పీ, దేశరక్షణ కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఘననివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఎప్పుడూ భరోసా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం ఎంటిఎం ఆర్ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు తమ కవాతు ద్వారా అమరవీరులకు నివాళులర్పించగా, కలెక్టర్, ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం కేవీఆర్ పెట్రోలు బంకు వరకు నిర్వహించిన ర్యాలీ, మానవహారంలో ఎస్పీ, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, డిఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, శ్రీధర్, వేణుగోపాల్, రామారావు, చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతన దారులకు ఈకేవైసీ కార్యక్రమం........



**చాగలమర్రి , అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి పట్టణంలోని కొత్త ఎస్సీ కాలనీ నందు జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు ఆధ్వర్యంలో కాలనీ లోని ఉపాధి వేతన దారులకు ఈకేవైసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీ కరీముల్లా, టెక్నికల్ అసిస్టెంట్ కాలేశా, ఫీల్డ్ అసిస్టెంట్, ఏపీడి ఆఫీస్ సిబ్బంది చాగలమర్రి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మహబూబ్ బాషా పాల్గొనడం జరిగింది. ఇంకా ఎవరైనా ఉపాధి వేతన దారులు తమ పుస్తకాలను ఈకేవైసి చేపించుకోవడానికి ఎంపీడీవో ఆఫీస్ లేదా గ్రామ సచివాలయాల్లో గాని చేపించుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివరావు తెలియజేశారు.

## 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ఈనెల 24న జిల్లాకు రాక

జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా

**అక్టోబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఈనెల 24న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న ఉదయం 3.30 గంటలకు సింహపురి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి ఉదయం 7.08 గంటలకు నెల్లూరుకు చేరుకొని గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటారు.మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య, విద్య రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్,ప్రధాన్ మంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతి తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు.కార్యక్రమానంతరం సాయంత్రం 04.35 గంటలకు వందే భారత్ లో నెల్లూరు నుండి బయలుదేరి రాత్రి 07.40 గంటలకు గుంటూరుకు చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కందుకూరు నియోజక వర్గం లో లక్ష్మీనాయుడు హత్యను ఖండించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటన

**మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రెండెకరాల భూమి తో పాటు 5లక్ష నగదు ఫిక్సిడ్ డిపాజిట్**



**అక్టోబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున పరిహారం ప్రకటించారు. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్ష నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు.ం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య

ఎన్నిక పట్ల ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా సమితి తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలియజేశారు



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబరు 21** ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య గారు విద్యార్థి దశ నుండే ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అప్పుడు టిడిపి ప్రభుత్వం బీకాం చదివే విద్యార్థులకు (బి ఈ డి) చేసే అర్హత లేకుండా జీవో తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడమే కాకుండా చలో అసెంబ్లీకి పిలుపునిచ్చి ఆ జీవోను రద్దు చేయించిన ఘనత కామ్రేడ్ ఈశ్వరయ్య గారికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు విద్యారంగ సమస్యలే కాకుండా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఏఐవైఎఫ్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యదర్శిగా పనిచేసి నిరుద్యోగుల సమస్యల పైన నిరంతరం గళం విప్పి ప్రభుత్వాలపై ఉద్యమం కొనసాగించాడని అలాంటి వ్యక్తి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ఎంతోమంది విద్యార్థులకు యువకులకు ఉత్సాహాన్ని ఇచ్చే కామ్రేడ్ ఈశ్వరయ్య గారు ప్రజల పక్షాన మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజా ఉద్యమాలను విజయ బాటలో నడిపిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సంతోషం వ్యక్తం చేస్తూ కోరుకుంటున్నాము వారు తెలియజేశారు

## కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుంది.బిజెపి పార్టీ ఫుల్ అవుతుంది.

ఒకరి తర్వాత ఒకరిని ఏదో సాకుతో నాయకులను బయటకు నెట్టేస్తున్నారు.



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 21** మాజీ జిల్లా అధ్యక్షునికి నోటీస్ ఇవ్వడమా, కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు బాబురావుకు వివరణ ఇవ్వాలని నోటీసు ఇవ్వడం బాధాకరమని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి మూలింటి మారెప్ప ఆవేదన వ్యక్తం పరిచారు.ఈరోజు తన చాంబర్లో విలేకరులతో మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఈ మధ్యకాలం ఏదో సాకుతో కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించడం,తొలగి పోయిన వారంతా బిజెపిలో చేరడం చూస్తే, కొందరు ఏ ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి పంపడం వారు బిజెపిలో చేరడం చూస్తే కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడం,బిజెపి పార్టీని బలపరచడం వంటి సందర్భాలు కనిపిస్తున్నాయని మారెప్ప తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో మాలలను మాదిగలతో పాటు అన్ని కులాల వారికి సముచిత న్యాయం కలిగించాలని,కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని మారెప్ప కోరారు.

# మండల కమిటీ. గ్రామ కమిటీ.అనుబంధ కమిటీల ప్రకటన కొరకు ఎదురుచూస్తున్న అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 21. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పడి సుమారు 16.నెలలు అయింది అయితే నేటికీ అనంతగిరి మండలానికి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అనేది అధికారకంగా ఏర్పాటు కాలేదు దీంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కొంత నిరాశతో ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా .అనంతగిరిమండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. అభిమానులు మండల కమిటీ. గ్రామ కమిటీ.అనుబంధ కమిటీల ప్రక్రియ పూర్తి చేసి బహిరంగంగా కమిటీల పేర్లను పత్రికలముఖంగా ప్రకటనచేయాలని సీనియర్ నాయకులు. కార్యకర్తలు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సమిరెడ్డి గురువులు. మట్టం బుద్దు. జన్ని చిట్టిబాబు. వంజరపు శంకరరావు. తదితరులు మంగళవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ త్వరగా ఏర్పాటు చేసి పార్టీ బాధ్యతలు అప్పగించి పార్టీ నడిపించే విధంగా పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకుని మండల కమిటీని ప్రకటించకపోతే తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అదేవిధంగా సంబంధిత అనుబంధ కమిటీలను కూడా ఏర్పాటు చేసి ప్రకటన చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే చాలా సమయం వృధా అయిందని పార్టీ బాధ్యతలు అధికారకంగా మండల నాయకులకు లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలు ముందుకు వెళ్లటం లేదని గుర్తు చేశారు. మండలంలో నాయకత్వం అనేది లేకపోతే కార్యకర్తలను ఎవరు నడిపిస్తారని కూటమిప్రభుత్వం ప్రవేశపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలంటే స్థానిక నాయకత్వం ఉండాలని. తద్వారా సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు వివరించే అవకాశం కార్యకర్తలకు ఉంటుందని గుర్తు చేశారు. పార్టీలో అంతర్గత తగాదాలను పక్కనపెట్టిపార్టీ శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని అరునియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సివేరిదోన్నుదొర పార్టీ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకొని త్వరగా కమిటీల ప్రకటన విడుదల చేయాలని నాయకులు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకత్వం లేకపోవడం వలన మంజూరైన ప్రభుత్వ పథకాల వివరాలు అధికారులు పార్టీ శ్రేణులకు తెలియపరచడం లేదని అధికారులకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ లేనట్లుగా భావించి ఇతర పార్టీ నాయకులతో కుమ్మక్కై అధికారులు కార్యక్రమాలుసాగిస్తున్నారని ఒకసారి గుర్తు చేశారు ఇప్పటికైనా రాష్ట్ర.జిల్లా. నియోజకవర్గ నాయకులు స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..





ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ...!

**వెంకటగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** వెంకటగిరి పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం. దేశానికి శాంతి, భద్రత కల్పించడంలో వారి పాత్ర అమూల్యం" అని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో పోలీస్ శాఖ నిర్వహించిన పోలీసు అమరవీరుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శాంతి భద్రతలు పటిష్ఠంగా ఉన్న రాష్ట్రమే అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుంది. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పోలీసు వ్యవస్థ మరింత దృఢంగా మారింది. పోలీసుల అంకితభావం వల్లే రాష్ట్ర అభివృద్ధికి బలమైన భద్రతా వాతావరణం ఏర్పడుతోంది" అన్నారు. అనంతరం విద్యార్థినిలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్, ఏఎంసి చైర్మన్, పట్టణ, రూరల్ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు,జనసేన పట్టణ అధ్యక్షులు, స్కూల్ ప్రిన్సిపాల్, స్కూల్ కమిటీ చైర్మెన్, పోలీసు అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేత





## . సచివాలయ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి, అక్టోబర్21,ప్రజాజ్యోతి న్యూస్** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి.వెంకటేశ్వరరావు పేర్కొ న్నారు. మంగళవారం తాళ్లపూడి మండలంలోని తిరుగుడుమెట్ట , పెద్దేవం,వేగేశ్వరపురం గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన రూ.137181 చెక్కులను నేరుగా లబ్ధిదారులు ఇంటికి వెళ్లి అందజేశారు. తిరుగుడుమెట్ట గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన టిడిపి కార్యకర్త మెంటే. చంద్రశేఖర్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 500000 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్యాని కి పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం వేగేశ్వరంపురం గ్రామం లో జూనియర్ కళాశాల ఆవరణను పరిశీలించారు. కాలేజీ ఆవరణ పరిశుభ్రంగా లేకపోవడంతో సచివాలయ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లడంతో నీరు నిల్వ లేకుండా బయటకు వెళ్లే లాగా చర్యలు చేపట్టాలని అలాగే కాలేజీ చుట్టూ చెత్తను తొలగించాలని సచివాలయ సెక్రటరీ కి ఆదేశాలు జారీ చేశారు. కాలేజీ సమీపంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులునామన. పరమేశ్వరరావుటిడిపి మండల అధ్యక్షుడు సిద్దా.దుర్గాప్రసాద్ ,కైగాల.శ్రీనివాస్,అల్లూరి .రాంబాబు, అన్నమరెడ్డి, సత్తిబాబు, కోడి. శంకరం, బోడపాటి. గంగరాజు, అంబటి. కృష్ణ, నామన .చినబూరయ్య, పెట్టా. రాంబాబు మరియు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాపట్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా

**బాపట్ల అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాపట్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన స్మృతి పేరేడ్‌కు అడ్మిన్ ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా అమరులైన పోలీస్ వీరుల జ్ఞాపకార్థం షహీద్ పుస్తక్ టోలి ని జిల్లా కలెక్టర్ కి అందజేసి, పుష్పగుచ్ఛాలతో పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు, ఆర్డీఓ పి. గ్లోరియా డీఎంహెచ్వో విజయలక్ష్మి తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1959లో లడక్ ప్రాంతంలో చైనా సైన్యంతో పోరాడి ప్రాణత్యాగం చేసిన సీఆర్‌పీఎఫ్ పోలీసుల స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. 2024 సెప్టెంబర్ 1 నుండి 2025 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారని, అందులో ఐదుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని తెలిపారు.జిల్లాలో అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమర వీరుల వారోత్సవాలు నిర్వహించనున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలను పరామర్శించడం, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు.జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడుతూదేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ వీరుల త్యాగమే సమాజంలో శాంతి, భద్రతలకు పునాది అని అన్నారు. పోలీసుల ధైర్యం, కర్తవ్య నిబద్ధత సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, పోలీస్ శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. తదుపరి ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు పచ్చజెండా ఊపి ప్రారంభించగా, పోలీసు సిబ్బంది, విద్యార్థులు అమరులకు జోహార్లు నినాదాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, అమర వీరుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరులో అడ్డు అదుపు లేని అసాంఘిక కార్యక్రమాలు

– మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**అక్టోబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకీ ప్రొద్దుటూరు పట్టణంలో అడ్డగా మారాయి అంటూ రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువయ్యాయి. కడప నుంచి గోవాకు క్యాసినో కి యువకులను లక్షల్లో డబ్బులు కట్టించుకొని జూదం క్రికెట్ బెట్టింగ్ అసాంఘిక కార్యక్రమాలు ప్రొద్దుటూరు నుంచి టిడిపి నాయకులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కౌన్సిలర్లు అక్రమ బియ్యం నకిలీ మద్యం యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఈనెల 23న కడప నుంచి క్యాసినో ఆటకు ఇండిగో విమానంలో టికెట్లు బుక్ చేసిన టిడిపి నాయకులు. ఈ విధంగా అక్రమ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని రాచమల్లు తెలిపారు

# తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండండి....

శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..!



**కావలి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో కావలి నియోజకవర్గంలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు,అన్నదాతలు తగిన జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.రెవిన్యూ,విద్యుత్, పోలీస్,అగ్నిమాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

# సమాజ సంరక్షకులు పోలీసులు.. ఎమ్మెల్యే వసంత!



**జి.కొండూరు:( అక్టోబర్ 21 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా...శాంతి భద్రతలను కాపాడేం దుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన పోలీస్ అమరు వీరుల త్యాగాలను స్మరిస్తూ వారికి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ,ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు... పోలీస్ అని ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో అన్నారు.ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీయం అని,ఏ అన్యాయం జరిగినా, ఏ ఆపద కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీస్ అని,పోలీసు లేని సమాజాన్ని ఊహించలేమని, రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సుకు నిరంతరం కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, ఉగ్రవాద, తీవ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, అసాంఘిక శక్తుల నుండి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి రాజీలేని పోరాటం చేస్తూ అసువులు బాసిన పోలీసు అమర వీరులకు జోహార్లు అని ఎమ్మెల్యే వసంత తెలిపారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నీసా...



**కలిగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాన్ నేపథ్యంలో మండలంలోని 17 పంచాయతీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కాలువలు దాటేటప్పుడూ వాహన దారులు జాగ్రత్తగా ఉండాలని జలదంకి ఎస్సై లతీఫున్నీసా తెలిపారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి మండలంలోని ఉబ్బుల వాగు, చీకటి వాగు, చిప్పలేరు, చిన్నక్రాక కలుజువాగు, సోమవరప్పాడు కలుజువాగు, గోపన్నపాలెం వాగు, మండలం లోని పలు చెరువులను పరిశీలించారు. తుఫాన్ ప్రభావం తో భారీ వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో లోతట్టు ప్రాంతాలపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వర్షాలు ఎక్కువైన నేపథ్యంలో పశువుల కాపరులు, రైతులు వాగులు, వంకలు, గుంటలు, కాలువలలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# పెరిగిన ధరలు - పేలని టపాసులు ..

**సీతారామపురం అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం వ్యాప్తంగా ప్రమిదల పండగ కోలాహలం నెలకొంది. వెనుపై మంచి సాధించిన విజయా గుర్తుగా ప్రజలంతా సంతోషంతో దీపావళిని జరుపుకు న్నారు. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా వెలుగుల వేడుకలను ఆస్వాదిస్తారు. అందరి ఇళ్లల్లో కొత్త కాంతులు విరజిమ్మాలని నూతన ఉత్సాహంతో పండగను జరుపుకున్నారు. దీపావలి రోజు టపాసులు కాల్చడం, బొమ్మల కొలువులు, ప్రమిదల్లో నూనె పోసి దీపాలు వెలిగించడం, విద్యుత్ అలకరణ వస్తువులకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తారు. దీపావళి అంటే పటాకుల మోత మోగించాల్సిందే.కాకరపూల వెలుగులు, టపాసుల శబ్దాలతో గ్రామాలలోని వీదులంతా పండగశోభ సంతరించుకుంది. గతేడాని కంటే ఈసారి ధరలు ఎక్కువగానే ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా అన్ని వస్తువుల ధరలు ఎక్కువగా పెరిగాయి అని వినియోగదారులు కూడా చెబుతున్నారు. భారీగా ధరలు ఉండటంతో 10 నుంచి 20 శాతం వరకు వ్యాపారులు కొంతమంది రాయితీ ఇస్తున్నారు. వినియోగ కాదులను ఆకట్టుకునేలా వ్యాపారుల వివిధ రకాల పటాకులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లల కోరిక మేరకు కొనాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ధరలు కాస్త ఎక్కువైనప్పటికీ పండగ రీత్యా తప్పడం లేదని వారు చెబుతున్నారు. ధరలు మాత్రం సామాన్యుడికి అందుబాటులో లేవని కొనగోలుదారులు చెబుతున్నారు. వెలుగులు వంచే పండుగకు కొందరు తమ బందువులకు మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఎలాగైనా పండుగను జరుపుకోవాలని కొందరు మట్టి ప్రమిదలో దీపాలు వెలిగించి ప్రకృతి ప్రేమికులుగా పండుగను జరుపుకున్నారు.



## అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి నివాళులర్పణ**



**బాపట్ల అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ వినోద్ కుమార్, జిల్లా ఎస్.పి బి. ఉమామహేశ్వర్, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.పోలీస్ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగం అమూల్యమని వారు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది దేశ సేవలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రత కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా జిల్లా డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి తాసిల్దార్ సలీమా జిల్లాలోని డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు

## నేడు పాఠశాలలకు సెలవు.....

**నెల్లూరు డిఇఓ.**



**నెల్లూరు అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** - నెల్లూరు కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాజా బాలాజీ రావు తెలిపారు.వాతావరణ శాఖ భారీ వర్ష సూచనలు ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆయా మండలాల విద్యా ధికారులు పాఠశాలలకు సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు

## అమరవీరుల ప్రాణ త్యాగం ఎప్పటికీ మరువలేం:

**డీఎస్పీ భార్గవి**



**ఎమ్మిగనూరు అక్టోబర్ (ప్రజా జ్యోతి ):**స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ భార్గవి పాల్గొని తలసేమియా భాదిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది దాదాపు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. అమరవీరుల ప్రాణ త్యాగం దేశానికి శ్వాశ్వత ప్రేరణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చాగమర్రి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక శోభ సంతరించనుంది............



**చాగలమర్రి , అక్టోబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో పురాతన చరిత్ర కలిగిన ఆలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుంచి కార్తీకమాసం సందర్భంగా శివునికి జలాభిషేకములు , పంచామృత అభిషేకములు , అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమాలు నెల రోజుల పాటు జరుగుతాయని ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.ఆలయ చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం 11 గంటలకు మహిళలచే విష్ణు సహస్రనామ స్తోత్రములు పఠిస్థారని తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయములో దర్శనం కొరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , కార్యనిర్వహణదికారి సి.సాయి జయచంద్రా రెడ్డి , కార్యనిర్వహణ కమిటీ సభ్యులు , కార్తీకమాసం కార్యవర్గ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి లో ఘనంగా దీపావళి



**తాళ్లపూడి, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి లో ఉన్న మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏ పండుగ అయిన ఘనంగా నిర్వహించడం ఈ స్కూలు యొక్క ప్రత్యేకత దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి అంగరంగ వైభవంగా దీపావళి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వివి అనిష్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించినందుకు గాను విజయానికి ప్రతీకగా దీపావళి జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా దీపావళి పండుగలో పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నట్లు తెలిపారు

## రబీ సీజన్ నాటికి నీటి కొరత లేకుండ చూస్తా:

**ఎమ్మెల్యే బీవీ**



**ఏమ్మిగనూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయకట్టుల ద్వారా అన్ని ప్రాంతాలకు నీటి సౌకర్యాలు ఉన్నా నియాజకరవర్గ వ్యాప్తంగా కొన్ని ప్రాంతాలకు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. వాటికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగు నీరు అందేలా ప్రణాళిక వేశామన్నారు. మొత్తం కలిపి 1000 ఎకరాలు ఉండగా వాటికి ఎల్ఎల్సి ద్వారా నీరు అందిస్తామన్నారు. రబీ కాలంలో ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ఢిల్లీ లోక్‌సభ ప్యానల్ స్పీకర్‌కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ను దీపావళి సందర్భంగా కలిశారు



**బాపట్ల అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** న్యూ ఢిల్లీలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కేంద్ర గృహ, పట్టణ అభివృద్ధి మరియు విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ని దీపావళి పండుగ సందర్భంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ బాపట్ల పరిధిలో ఇల్లు లేని పేద కుటుంబాలకు హౌసింగ్ స్కీమ్ వర్తింపజేయాలని, అలాగే ఒక ముఖ్య విద్యుత్ ప్రాజెక్ట్ అమలుకు మంత్రిని అభ్యర్థించారు.మంత్రి, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీ పేర్కొన్నారు, ప్రాజెక్ట్ అమలులోకి వచ్చినట్లయితే గ్రిడ్ కనెక్టివిటీతో పాటు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున సృష్టించబడతాయని.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):** పట్టణంలో వివిధ వార్డులకు చెందిన 26 మంది బాధితులకు రూ. 9. 68 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 122 మంది బాధితులు రూ. 1.12 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

**తాసిల్దార్ హేమంత్ కుమార్..**

**వరికుంటపాడు అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి కె. సంతోష్)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరికుంటపాడు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ హేమంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం వరికుంటపాడు తాసిల్దార్ కార్యాలయం లో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు91 91775 04909 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదేని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయవచ్చునని తహసిల్దార్ పేర్కొన్నారు. వాగులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు వారికి సంబంధించిన పంటలు, ధాన్యము, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలిని అన్నారు.ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు,ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులను సిద్దంగా ఉంచుకోవాలని వైద్యశాఖాధికారులను ఆదేశించినట్లు తాసిల్దార్ హేమంత్ కుమార్ తెలియజేశారు.

## దేవరాజుసూరయపల్లి హైవే రోడ్డుపై లారీ ఢీకొట్టడంతో గేదెలు మృతి...



**సీతారామపురం అక్టోబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్)** దేవరాజుసూరయపల్లి హైవే రోడ్డుపై మంగళవారం సాయంత్రం లారీ గేదెలను డీకొని రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక వివరాల మేరకు.. సీతారామపురం నుంచి గ్యాస్ సిలిండర్ల లోడుతో లారీ కడపకు వెళు తుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదంలో మూడు గేదెలు అక్కడిక్కడే చనిపోయాయి. దీంతో కొద్దిసేపు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు, హైవే నిర్వాహకులు తొలగింపు చర్యలు చేపట్టి ట్రాపిక్ ను నియంత్రించారు. ఈ నెలల్లో ఈ సంఘటనలు జరగటం రెండుసార్లు అని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ దేవరాజుసూరయపల్లి హైవే జంక్షన్ ఏర్పాటు చేయకపోవటంతో మరియు లైట్లు కూడా లేక పోవటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న లైట్లు మరియు జంక్షన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టలేదనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ జంక్షన్ ఇలానే ఉంటే రానున్న రోజుల్లో అనేక ప్రమాదాలు జరగ మానవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకను జరుపుకున్న మనోజ్ఞ

**. విద్యార్థులకు పలక, పెన్సిల్అందచేత**



**తాళ్లపూడి,అక్టోబర్21, ప్రజాజ్యోతి న్యూస్** మండలంలో పైడిమెట్ట గ్రామానికి చెందిన డా.జొన్నకూటి ప్రమోద్, అనిత దంపతుల కుమార్తె నాగ మనోజ్ఞ తన పుట్టినరోజు ను ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకుంది.తాళ్లపూడి శ్రీ విజేత హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న మనోజ్ఞ ప్రక్కిలంక స్పెషల్, ప్రక్కిలంక మెయిన్, పైడిమెట్ట స్కూల్ లో చదువుతున్న 90 మంది విద్యార్థులకు పలక, పెన్సిల్. చాక్లెట్స్ ను పంచిపెట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు మనోజ్ఞ ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రైతులకు 10 లక్షల విలువగల డ్రోన్లు అందించిన ఎమ్మెల్యే బీవి




**ఎమ్మిగనూరు అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని నందవరం మండలం మాచాపురం మరియు నందవరం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు 80 శాతం రాయితీతో రూ.10 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్లను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు రాయితీలపై డ్రోన్లు సరఫరా చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నందవరం మండలం అధ్యక్షులు కాసిం వలి,స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com